24-9Pg1exHMNWJQEBPRCKLT.qxd:24-9Pg1exHMNWJQEBPRCKLT.qxd 01/01/01 10:34 AM Page 1

వాహిని
గత వారంరోజులపై విహంగవీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు
fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50



## మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా

జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో



# సమష్టి శక్తిలోనే మానవాళి విజయం

### ఐరాస 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'సదస్సులో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు... సమిష్టి శక్తిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ శాంతి,అభివృద్ధికి గాను, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. న్యూయార్క్‌లని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు.ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తునన వేళ... మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధం గా ఉందని తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం,ఆహారం,ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. భారత దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపారు. తద్వారా సుస్థిరాభివృద్ధి విజయం సాధిం చవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

# త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళికి మహిళలకు ఇంటింటికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.స్త్రీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.ఆడబిడ్డ భరణం కార్యక్రమాన్ని వెంటనే అమలులోకి తెస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు.త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు,గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లండించారు.గత ప్రభుత్వం తిరుమల లడ్డూప్రసాదంతో జంతు కొవ్వు

>>2

# మైనార్టీ పథకాలకు కొత్తరూపు

### ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజంలకు రూ. 5 వేలు గౌరవ వేతనం

### కడప హజ్ హౌస్, గుంటూరులో క్రైస్తవభవనం, నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

## సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పనథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని వీటి కోసం పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఒతర నిర్మాణాలు పూర్తి చేయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరి చేసి అందులో రూ.15కోట్లు ఖర్చుచేసిందని 80 శాతం నిర్మానం పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్‌భవన్‌కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా ఆ పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌ను రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డు ల్యాండ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించగా సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయాలని అందులో ఆవర్గానికి చెందిన వారే భాగస్వాములుగా

>>2

### విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టులో

# ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

### ఎ-2గా పిఎస్‌ఆర్, ఎ-3గా క్రాంతి రాణా, ఎ-4గా విశాల్ గున్నీలు

### ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంత రావు, సిఐ ముత్యాల సత్యన్నారాయణ



కుక్కల విద్యాసాగర్, పిఎస్ఆర్, క్రాంతిరాణా, విశాల్ గున్నీ(ఫైల్)

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులోఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది.ముంబయి సినీ నటి జత్వానీని వేధించి,ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహారించుకునేలా చేసిన ఐపిఎస్ అధికారులలో తొలుత 2వ నింది

>>2

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

100 ఎకరాల్లో ఏర్పాటు: సిఎం చంద్రబాబు

2లో

### శివారెడ్డి హత్య కేసు

## ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

2లో



24-9pg2exHMNWJQE.qxd:24-9pg2exHMNWJQE.qxd 01/01/01 10:25 AM Page 1





సోమవారం న్యూయార్క్‌లో ఇంజినీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

>> తునిగా పిఎస్ఆర్ ఆంజనేయులు, 3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపర్చారు. విద్యాసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా, పిఎస్ఆర్ ఆంజనేయులు, మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు. కీలక నిందితుడైన విద్యాసాగర్ నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని, దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇక తదుపరి తమ వంతేనేమోననే ఆందోళనలో ఒక ఎస్ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం.

## వరదబాధితులకు పరిహారం పెంపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సంభవించిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నిర్దేశించిన మొత్తం కంటే ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను మార్చుతూ రెవెన్యూశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా వరద ముంపు బాధితులకు సాయం చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఈ ఉత్తర్వులు జారీ చేసారు. 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ళు పూర్తిగా నీట మునిగిన బాధితులకు ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన రూ.11వేలకు బదులుగా రూ.25వేలు ఆర్థిక సామం చేయనున్నారు.

మొదటి ఫ్లోర్‌లో ఉన్న ముంపు బాధితులకు రూ.10వేలు, వరదలకు ధ్వంసమైన దుకాణాలకు రూ.25వేలు, వ్యవసాయ పంటలకు హెకార్టుకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. వరదలు, వర్షాలు కారణంగా ఇళ్ళు ధ్వంసమైన వారికి కుడా గృహనిర్మాణ పథకాల కింద ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## శివారెడ్డి హత్య కేసు: ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు..
అందరూ రౌడీషీటర్లు..

అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నిందితుడు

ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ద్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్ళ రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చపిఓయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేసన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్ ్మ యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జ్ షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజ య్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గ ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెషన్స్ కోర్టులో ఎస్‌సి, 74/2022గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్ కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు.



సోమవారం ఢిల్లీ సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో.. సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఢిల్లీ నూతన సిఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆతిశీ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అదిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరిం చారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచి ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటు పైనా సిఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకు ముందు మైనార్టీ సంక్షేమ శాఖపై ఏపీ సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మైనారిటీ పథకాలకు కొత్తరూపు

>> ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి పలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్‌లకు మౌజంలకు నెలకు గౌరవ వూతనం కింద రూ.10వేలు, 5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. క్రిస్టియన్లకు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

>> వినియోగించారు. ప్రజల మనో భావాలు దెబ్బతీసిందని, దోషులను వదలిపెట్టమని హెచ్చరించారు. గత ప్రభత్వం తప్పుతు సరిదిద్దుతూ వ్యవస్థలు చక్కబెడుతున్నట్లు చంద్రబాబు చెప్పా రు. ప్రజల సెంటిమెంట్‌తోను ఆడుకునే స్థాయికి వైకాంగ్రెస్ పార్టీ దిగజారింది. నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్దా లను పదేపదే చెప్పి ప్రజలను మోస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాం, తిరుమల గోవింద నామస్మరణే వినపడాలన్నారు. తిరుమల ఏ నినాదాలు వినపడకూడదని ఆదేశించామన్నారే. 2029 నాటికి తెలుగుదేశం పార్టీను తిరుగలేని శక్తిగా మారుస్తాం అన్నారు. నామినేటేడ్ పోస్టుల భర్తీ కసరత్తు చేస్తున్నాం, పార్టీ కోసం కష్టపడిన వారికి నామిననేటేడ్ పదవులు, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం, కార్యకర్తలకు ప్రమదా బీమాను రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామ న్నారు. కార్యకర్తలు స్వతహాగా ఎదిగేలా వారికి ఎంపవర్ మెంట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం తరువాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నీచ రాజకీయాలను గమనించి ప్రజలు అసహ్యపడుతన్నారన్నారు.

## మిస్ ఇండియా యూనివర్స్‌గా రియాసింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీ పడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా.

## నిబంధనల మేరకే బదలీలు: డి.సిఎం పవన్



**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బదిలీలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పేషీ అధికారులతో సమీక్షించారు. మంగళగిరి లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్, జిల్లా పంచాయితీ అధికారులు, జడ్పి సిఈఓ, డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో మాతృశాఖలో ఉన్న అధికారులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడంతో ఇప్పటి వరకూ ప్రాధాన్యత లేని స్థానాల్లో ఉన్నవారికి ఇప్పుడు సరైన పోస్టింగ్ లభించినట్లు పవన్ తెలిపారు. దీనికోసం పారదర్శకంగా కసరత్తు చేసిన ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. అదే విధంగా బదిలీల ప్రక్రియపై వచ్చిన ,కథనాలను., వాటిపై స్పందనను అధికారులు డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిని సమగ్రంగానే అధ్యయనం చేయాలన్నారు. నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి అంవాన్ని సీరియస్ తీసుకోవాలన్నారు. పొరపాట్లుకు అవకాశాలుండ కూడదన్నారు. ఒక నిబంధనను నిర్దేశించిన తరువాత ఆ పరిధి దాటకూడదన్నారు. దీని వలన మన నిబద్దతను అనుమానించే పరిస్థితులు వస్తాయన్నారు. సమాచారం పబ్లిక్‌లోకి వెళ్ళేటప్పుడు కచ్చితంగా ఉండాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం** :రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం** : ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం**: ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం** : కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం**: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య** : కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం**: ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు**: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం**: చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం**: సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్త్ర, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం** : శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4157 5764 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9880 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0471 2086 3775 5963 7651 9446
0653 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6743 8515
1131 2969 4942 6809 8595

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8559 9081
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
3234 4754 6142 9257 9793
6th Prize Rs.50/-
0114 1743 3353 4771 6475 8590
0185 1780 3389 4783 6501 8599
0188 1864 3748 4966 6663 8666
0256 2240 3753 5063 7007 8711
0527 2350 3901 5122 7151 8833
0625 2524 4014 5289 7216 8959
0863 2586 4070 5344 7248 9009
0888 2596 4278 5345 7382 9243
1032 2815 4294 5388 7441 9369
1074 2823 4319 5484 7476 9624
1090 2931 4388 5601 7570 9700
1092 2947 4496 5627 7863 9701
1292 2992 4612 5952 7949 9818
1324 3079 4685 5992 8043 9894
1369 3203 4713 6076 8106 9935
1551 3288 4736 6139 8385
1645 3345 4742 6389 8413

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
6965 8213 9230 9480 9775
6th Prize Rs.50/-
0073 1639 4088 5300 7161 8509
0145 1652 4151 5394 7186 8516
0211 1665 4159 5472 7188 8771
0225 2244 4414 5656 7243 8920
0525 2358 4567 5708 7344 8929
0570 2457 4637 5746 7383 9103
0640 2528 4641 5973 7389 9125
0642 2644 4642 6235 7414 9160
0678 2763 4740 6314 7535 9328
0700 2890 4848 6444 7599 9409
0707 3092 4861 6491 7619 9428
1033 3123 4897 6546 7893 9445
1036 3294 4965 6867 8019 9584
1074 3303 5121 6885 8155 9861
1232 3600 5162 6947 8223 9888
1402 3726 5203 7117 8301
1472 3928 5281 7157 8333

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
3rd Prize Rs.3500/-
00186 02195 03216 05376 26171
48591 51909 68241 75812 78337
4th Prize Rs.200/-
0021 0245 1067 1113 1212
1312 3037 3419 6977 9488
5th Prize Rs.100/-
0484 1210 1233 3042 3409
3814 4456 4572 4966 5939
6th Prize Rs.50/-
0034 2172 4205 5708 7060 8921
0067 2476 4212 5746 7106 9051
0124 2668 4615 5796 7131 9182
0318 2722 4653 5850 7233 9220
0428 2778 4759 5903 7250 9337
0802 2821 4791 5904 7496 9340
0811 2856 4808 5921 7682 9342
0841 2917 4906 6072 7772 9440
1158 3141 4908 6122 7842 9464
1444 3172 4982 6187 7871 9603
1616 3254 5128 6331 7899 9605
1640 3353 5146 6372 8054 9642
1752 3410 5219 6380 8078 9655
1768 3521 5318 6544 8514 9938
1914 3740 5488 6922 8672 9953
1963 3852 5632 7007 8675
1993 3999 5706 7038 8807

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
3rd Prize Rs.3500/-
03921 24787 32509 46069 69673
78620 91438 92203 92916 96669
4th Prize Rs.200/-
0976 3113 4500 4670 5236
6346 7088 7797 7863 8381
5th Prize Rs.100/-
0427 1270 1346 1394 1983
6206 6619 7116 7446 9172
6th Prize Rs.50/-
0112 1478 2860 5190 6833 8355
0168 1570 3070 5199 6891 8369
0252 1643 3079 5313 6898 8478
0349 1722 3296 5477 7049 8652
0413 1761 3378 5694 7068 8880
0525 1774 3794 5698 7330 9063
0613 1841 3858 5855 7365 9138
0620 1891 3887 5868 7376 9308
0751 2198 3971 5932 7462 9342
0904 2265 4283 5995 7562 9486
0912 2279 4350 6005 7641 9708
0973 2317 4449 6415 7838 9887
1064 2359 4451 6418 7901 9916
1069 2535 4453 6474 7955 9958
1088 2622 4811 6482 8091 9982
1205 2724 4970 6590 8145
1396 2791 5007 6782 8302

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
11511 19341 22257 27260 31312
31670 37551 55525 70114 80040
4th Prize Rs.200/-
0011 0098 0629 0660 4044
4767 7130 7876 8182 8830
5th Prize Rs.100/-
2009 2644 4461 4745 5019
5641 5906 6714 8892 9295
6th Prize Rs.50/-
0001 2294 3989 5456 6734 8545
0227 2410 4173 5627 6958 8608
0272 2477 4177 5682 6970 8724
0548 2538 4268 5698 7096 8776
0611 2619 4321 5717 7135 9034
0667 2810 4528 5720 7182 9071
0838 2834 4534 5745 7320 9196
0898 2876 4596 5773 7344 9288
1000 2901 4626 5842 7544 9384
1010 3098 4662 5845 7553 9544
1110 3275 4712 5875 7731 9549
1504 3312 4758 5929 7765 9616
1515 3425 4769 6093 7844 9631
2012 3488 4946 6144 7942 9912
2015 3576 4955 6320 8097 9946
2034 3860 5240 6396 8112
2132 3952 5348 6598 8218

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
06590 08618 09046 09694 16853
28597 56134 66102 86412 92091
4th Prize Rs.200/-
0053 0237 1406 1473 1885
3072 3434 3759 5389 7266
5th Prize Rs.100/-
2017 2499 3040 5022 5196
5418 7624 8984 9607 9777
6th Prize Rs.50/-
0010 1198 2779 4837 6423 8526
0127 1274 3214 5360 6524 8640
0409 1307 3303 5361 6536 8655
0485 1318 3456 5531 6617 8704
0519 1333 3473 5554 6629 8721
0593 1804 3729 5589 6676 8763
0603 1852 3774 5649 6976 8782
0628 1856 3907 5760 7091 8862
0700 1879 4036 5872 7527 9108
0735 1928 4150 5895 7567 9192
0797 1970 4244 6020 7657 9499
0869 1993 4329 6048 7767 9518
0895 2015 4359 6054 8058 9781
0990 2065 4497 6115 8112 9812
1103 2275 4543 6163 8280 9913
1107 2283 4682 6283 8296
1191 2568 4702 6284 8470

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
3rd Prize Rs.3500/-
05119 06084 09155 10209 31146
39737 79615 88663 92868 97824
4th Prize Rs.200/-
0315 1238 1985 2216 3190
3194 3241 5929 6155 7965
5th Prize Rs.100/-
2427 2880 3349 3432 3873
5232 7391 9181 9715 9920
6th Prize Rs.50/-
0069 2191 3943 5334 7622 8980
0070 2232 4043 5436 7632 9177
0109 2260 4189 5588 7734 9204
0771 2346 4215 5715 7737 9327
0797 2444 4577 5791 7749 9389
1247 2535 4686 5874 7908 9390
1253 2548 4740 6067 7956 9435
1304 2677 4833 6125 8065 9521
1374 2767 5018 6188 8161 9577
1377 2822 5026 6357 8168 9595
1486 2826 5109 6590 8255 9728
1770 2839 5152 6658 8271 9769
1793 2997 5280 6708 8426 9782
1980 3213 5283 6830 8501 9840
2010 3361 5296 7115 8591 9934
2155 3466 5311 7130 8681
2165 3767 5315 7591 8786

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
3rd Prize Rs.3500/-
00570 03548 12721 15514 25260
35680 59338 62130 64747 94768
4th Prize Rs.200/-
0339 1189 1230 1913 3247
5182 8264 8364 8425 9894
5th Prize Rs.100/-
0756 0803 1122 2677 4322
5878 5993 6903 7973 9462
6th Prize Rs.50/-
0058 1765 3337 4895 6643 8419
0129 2169 3400 4897 6649 8667
0280 2266 3505 5392 6928 8679
0285 2347 3529 5405 6942 8725
0437 2381 3722 5496 6945 8765
0529 2389 3774 5544 7355 8805
0585 2606 3868 5652 7403 8853
0611 2627 4171 5694 7569 8878
0613 2688 4245 5748 7643 8973
0644 2821 4264 5799 7957 9344
0676 2842 4458 5948 7989 9383
0816 2889 4484 5983 8036 9495
0917 2908 4528 6077 8122 9517
1066 2992 4538 6152 8167 9702
1126 3037 4607 6239 8236 9880
1198 3114 4751 6319 8274
1578 3237 4894 6501 8370

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
3rd Prize Rs.3500/-
14568 25468 36502 47130 47542
69780 69939 71806 82804 93595
4th Prize Rs.200/-
0385 1351 2951 3544 3560
5709 6349 7310 9045 9558
5th Prize Rs.100/-
0018 0134 3938 4110 6348
8221 8371 8444 8529 8682
6th Prize Rs.50/-
0037 1826 3371 4940 6822 8125
0251 1930 3546 5097 6966 8183
0301 2081 3576 5226 7036 8201
0302 2119 3717 5286 7079 8414
0496 2350 3919 5292 7237 8507
0590 2416 4087 5390 7272 8535
0877 2459 4111 5403 7388 8595
1001 2497 4150 5666 7406 9147
1150 2521 4305 5790 7662 9231
1280 2604 4328 6009 7692 9347
1420 2620 4335 6038 7693 9465
1448 2641 4375 6226 7825 9538
1470 2867 4449 6293 7906 9641
1502 3025 4509 6333 8013 9657
1525 3125 4544 6357 8014 9826
1644 3315 4691 6658 8019
1710 3341 4700 6774 8116

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68574
3rd Prize Rs.3500/-
13271 13600 24135 35288 35943
46555 57446 79224 81530 92451
4th Prize Rs.200/-
2535 2990 3253 3778 4036
5930 5997 7436 8079 8559
5th Prize Rs.100/-
0406 1539 2345 3887 4791
4807 5564 5771 5820 8409
6th Prize Rs.50/-
0021 1552 3089 4821 7162 8803
0157 1664 3262 4969 7188 8819
0286 1666 3569 5048 7489 8844
0522 2159 3611 5306 7585 8947
0612 2248 3866 5389 7594 9053
0675 2301 3965 5462 7679 9146
0826 2430 4021 5542 7737 9215
0830 2477 4082 6089 8229 9545
0883 2485 4083 6146 8325 9657
0983 2539 4132 6215 8371 9770
1137 2711 4183 6291 8394 9786
1268 2750 4247 6399 8570 9825
1277 2766 4285 6438 8612 9955
1382 2863 4305 6457 8675 9963
1406 2891 4332 6702 8734 9966
1531 2941 4565 6822 8759
1533 2980 4775 7144 8790

24-9Pg3exHMNWJQECL.qxd:24-9Pg3exHMNWJQECL.qxd 01/01/01 9:52 AM Page 1



## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణలతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచరాణకు ఆదేశించింది. దీంతో చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ మండి పడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. జగన్, ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీం కోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్ రూంలో ఉన్న నెయ్యిడబ్బాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## నాణ్యతలో రాజీ లేదు
### రాబోవు రోజుల్లో లాబ్ ధృవీకరణతోనే అనుమతి
### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - వార్తకు స్పందన

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి కొనుగోలు చేస్తున్న సరకుల నాణ్యతకు సంబంధించి లాబ్ ధృవీకరణతోనే అనుమతిస్తామని, నాణ్యతలో రాజీ లేదని వార్త దినపత్రిక అందించిన సమాచారంతో రాబోవు రోజుల్లో అన్ని వస్తువుల్ని పరిశీలించిన తరువాతనే స్వీకరిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన 'శివయ్యకు వాసన లేని నెయ్యి' శీర్షికకు స్పందించిన ఎంఎల్ఏ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిశీలనలు జరిపించారు. సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పలుమార్లు వార్తదినపత్రికను అభినందించారు. రాబోవు రోజుల్లో లడ్డులకు తయారు చేయు సరకులు శెనగపిండి, అన్నప్రసాదానికి వాడే బియ్యం, జీడిపప్పు, ద్రాక్ష, చక్కెర ప్రతి వస్తువును నాణ్యత పరిశీలించిన తరువాతనే స్టోర్స్‌కు అందించేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిని ఐదేళ్ళ పాటు పరిపాలించిన నాయకుని అవినీతి దాహంతో దేవస్థానం వ్యవస్థ కుప్పకూలిందన్నారు. లంచాల మయంగా మారిందన్నారు. దళారుల అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క చోట లంచాలు కాబట్టి నాణ్యత లేని సరకులను కాంట్రాక్టర్లు అందిస్తున్నారన్నారు. తాను అధికారం చేపట్టిన వంద రోజుల్లో అవినీతి పందికొక్కులను బయటకు పంపటంతో ఆలయ ఆదాయాలు నెలకు సుమారు రూ.2కోట్లు పెరిగిందన్నారు. వార్త సూచనలతో దిట్టం పెంచామన్నారు. అంతేకాక 'ప్రసాదా లంటే భక్తి భావం కలిగేటట్లు' బ్రాహ్మణులు మడిగట్టుకొని ఉండే వారి చేత మాత్రమే తయారు చేయిస్తామన్నారు. ఇక నెయ్యిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సరాసరి కంపెనీల నుంచి కొనుగోలు చేయగలమన్నారు. వైష్ణవి కంపెనీకి సంబంధించి తాను ఆరా తీసానని ఈ కంపెనీ ఉత్తర భారత దేశంలో ఉందన్నారు. దాని పేరుతో కొందరు పబ్బం గడుపుకుంటున్నారని తనకు సమాచారం ఉందన్నారు. ఈ కంపెనీ పేరుతో ఖమ్మంలో బ్రాంచి ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా చేస్తున్న నెయ్యి శ్రీకాళహస్తికి సుమారు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంఎల్ఏ అవాక్కయ్యారు. అంతా ప్రక్షాళన చేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వరాలయం అన్నా, ఇక్కడ లడ్డు, పులిహోర ప్రసాదాలంటే భక్తి భావం కలిగేటట్లు తయారు చేయిస్తామన్నారు. కాగా తిరుపతి లడ్డుల వివాదం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు నాయకులు వ్యవహరించారన్నారు. ప్రభుత్వం వారిని వదిలపెట్టదన్నారు.

ఐయస్ఐ ముద్ర ఉంది:

శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌మాట్లాడుతూ వైష్ణవి కంపెనీ నెయ్యిని ద్వారకా తిరుమల, కాణిపాకం, తిరుమలలో కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఈ కంపెనీకి ఐయస్ఐ ముద్ర ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా లాబ్ ఏర్పాటుకు రూ.15కోట్లు ఖర్చు అవుతుందని తరువాత దానిని నిర్వహణకు బోలెడు ఖర్చు ఉంటుందని కాబట్టి సాధ్యం కాదన్నారు. కాబట్టి లాబ్‌ల సర్టిఫికేట్లుతోనే తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్ళ కాలంలో లంచావతారాలు తయారై భయం, భక్తి లేకుండా పోయిందని శాసనసభ్యుడు అన్నారు. ప్రస్తుతం భయం, ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ
### - సిఎం చంద్రబాబు వ్యవహారాలపై ఫిర్యాదు



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలను ఇబ్బంది పెట్టే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, తిరుపతి లడ్డూ కల్తీ అంశంతో సహా అనేక తప్పుడు కేసులు తమ కార్యకర్తలపై పెడుతున్నారని ఆరోపిస్తూ ప్రధాన మంత్రికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విషప్రచారం చేస్తున్నారని లేఖ రాసారు. ప్రజలు మధ్య సున్నిత పరిస్థితులు సృష్టించే రీతిలో కథలు అల్లుతున్నారు. ఆయ ప్రభుత్వ హయంలో జరిగిన తప్పిదాలను తమ పార్టీపై వచ్చేలాగా విష ప్రచారం చేస్తున్నారని ఈ లేఖలో రాసారు. అబద్దాలకు పక్కదోవపట్టించి, వాస్తవాలను కప్పేడుతున్నారు. నిజాన్ని నిలువునా తొక్కేస్తున్నారన్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం ప్రాంగణాన్ని రాజకీయవేదికగా చేస్తున్నారన్నారు. కల్తీ నెయ్యి అంటూ చంద్రబాబు చెబుతున్న నెయ్యి ఆయన పదవి చేపట్టిన తరువాతనే జరిగిందన్నారు. రాష్ట్రం ప్రతి అంశాన్ని రాజకీయంశాలతో ముడిపెట్టి చంద్రబాబు కుట్రులు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడో జరిగిన కేసుల్లో తమ పార్టీ కార్యకర్తలను 41 సీఆర్పీసీ ఇచ్చి అరెస్ట్‌చేసినా తప్పుడు కేసులు పెడుతున్నారు. తమ కార్యకర్తలపై జరుగుతున్న దాడు, అక్రమ కేసులు నమోదు, తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. చంద్రబాబు అక్రమాలకు అడ్డకట్ట వేయాలన్నారు. ఈ వ్యవహారంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్‌లో రాష్ట్ర బృందం పర్యటన

**సచివాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం కొరకు గుజరాత్ లోని గిఫ్ట్ సిటిలోని రోడ్లను పరిశీలించనున్న రా ష్ట్ర హైలెవల్ కమిటీ బృందం వెళ్ళింది. రానున్న 6నెలల్లో ఆంధ్రలోని రహదారులను బాగుచేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పిపిపి విధానం అమలు కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయనున్న బృందం. గుజరాత్ పర్యటనలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి నయిముల్లా, ఏపి ఆర్డీసి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## దేవాదాయ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖలో ఉప కమీషనర్లు, అదే కేడర్, వివిధ ఆలయాల ఈవోలుగా పనిచేస్తున్న 14మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వివిధ ప్రధాన ఆలయాలకు చెందిన ఆరుగురు ఈఈలుచ ఇంకా కింద స్థాయి ఇంజినీర్లు, ఆలయ సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వుల జారీ అయ్యాయి, ఈ శాఖలో ఇతర క్యాడర్ అధికారులను బదిలీ చేస్తున్నారు, ఆ ప్రక్రియను పూర్తి చేసారు. బదిలీ అయిన వారంతా వెంటనే వారికి కేటాయించిన విధుల్లో చేరవలసి ఉంటుంది.

## 25న ఆరుద్ర నక్షత్రం: శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో హోమాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ, తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం తెలిపారు. బుధవారం మహాశివుని జన్మనక్షత్రం ఆరుద్ర రోజున ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఆ రోజు ఉదయం 9 గంటలకు అచ్చుత రాయల మండపంలో లోక కళ్యాణార్థం శాంతి హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## శివయ్యను దర్శించుకున్న 25వేల మంది భక్తులు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి పెరటాసి నెల రద్దీ చోటు చేసుకుంది. నాలుగురోజులుగా ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. సోమవారం భక్తుల సంఖ్య పెరిగింది. సాయంత్రం రాహుకాల సమయంలో పూజలకు భక్తులు కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2638 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 134 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 37 జరిగాయి. అర్చనలు 129, గోపూజలకు 71 మంది దీపారాధన 13 హోమాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

## డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ



డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ.సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత, విమర్శకుడు డాక్టర్ పైడిపాల మనస్సు కవి ఆత్రేయపై రచించిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ విజయవాడ ఐలాపురం సభా ప్రాంగణంలో జరిగింది. పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలనచిత్ర దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, పుస్తక స్వీకర్త డాక్టర్ యండ్లూరి రామసుబ్బారెడ్డి, రెంటాల జయదేవ్, కొల్లూరు పాల్గొని ఆత్రేయ రచన పటిమను శ్లాఘించారు. ఆత్రేయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ వ్యాససంపుటి రాసిన పైడిపాలను ప్రసంసించారు. ఆత్రేయ రచనల్లో ఆర్ధ్రత, అభ్యుదయం, విరహం, ప్రేమతో పాటు అనేక నవ్యాంశాలుంటాయన్నారు. ఆయనపై పైడిపాల లోతైన పరిశీలన చేసారన్నారు. ఆయన రచనల్లో అభ్యుదయంశాలు అంతర్లీనంగా ఉంటుం దన్నారు.

ఆత్రేయ రచన లెన్నింటినో శ్రీశ్రీ రాసారనే అభిప్రాయపడిన సందర్భాలు న్నాయన్నారు. ఆత్రేయ కవిత్వం అజరా మరం అన్నారు. ఆత్రేయ రాసిన అనేక గీతాలు ఇప్పటికి పాటల పెదాలపై పల్లవిస్తుంటా యన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, కందికొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టేసారు
### - మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ - టిడిపిలో చేరతామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని మాజీ ఏంపీ మోపిదేవి వెంకటరమణ స్పష్టం చేసారు. తనను మాజీ సీఎం జగన్ నాలుగేళ్ళు రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టెసారన్నారు. కనీసం నియోజకవర్గం ప్రజలకు కుడా అభివృద్ధి పనులు చేయలేకపోయా నన్నారరు. నలుగురికి సీట్లు ఇప్పించే స్థాయి నుంచి గత ఎన్నికల్లో సీటు తెచ్చుకోలేని స్థితికి వైకాంగ్రెస్ పార్టీలో దిగజార్చారన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు సభా ప్రాంగణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేతలతో ఆత్మీయ సమావేశ: నిర్వహించారు. ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ ఇన్నేళ్ళు బాధ్యతగా రాజకీయాలు చేసానన్నారు. పార్టీ మారే నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. మాజీ సీఎం జగన్‌తో నా ప్రయాణం ఏలా సాగిందో అందరికి తెలుసు, కొన్ని సందర్బాల్లో అధికారంలో ఉన్నమా ? ప్రతిపక్షంలో ఉన్నామో అని ప్రశ్నించుకున్నాను. ఇంత వరకు ఒకరితో వేలెత్తి చూపించు కోవడంలేదు, ఎన్నికల్లో టికెట్ ఇవ్వ లేదన్నారు. రాజ్యసభ సభ్యత్వంపై నాకతం ఆసక్తి లేదు, ప్రజల్లో ఉండా ల నుకున్నాను. జగన్‌తో ఇంత దూరం ఏర్పడిన తరు వాత ఆయన నాయత్వంలో పని చేయడం సరికాదని ఎన్నికల ముందే పార్టీ మార దమను కున్నాను. పార్టీకి ద్రోహం చేసినట్లు అవుతుందని ఆగాను. పార్టీ నిల బెట్టిన అభ్యర్ధి కోసం ఎన్నికల్లో కష్టపడ్డాను, కష్టపడి ఈ స్థాయికొచ్చాక రాజకీయాల్లోంచి వైదోలగడం సరికాదని ఆలోచించుకొని తెలుగుదేశం పార్టీలో చేరతానని ఢిల్లీలో చెప్పాను, మీ నిర్ణయం చెప్పాలనా ఈ సమా వేశం నిర్వహించా మన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ మత్స్యకారుల పిల్లల కోసం గురు కులాలు, 55 ఏళ్ళకు పింఛన్ ఇప్పించిన ఘనత సీఎం చంద్ర బాబుదేన న్నారు. మత్స్యకార సామా జిక వర్గాన్ని స్వర్ణయుగంలోని తీసుకెళ్తా మన్నారు. అమరావతిలో ఎకరం స్థలంలో మత్స్యకార భవనాన్ని నిర్మిస్తామన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో శాసనమండలి పదవి ఇచ్చినా సమస్యలు తీర్చే అవకాశం మాత్రం ఇవ్వలేదని మాజీ ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ సమావేశంలో మోపీదేవి వెంకటరమణను ఘనంగా సత్కరించారు.



మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

### మానవ అక్రమ రవాణాపై 26,27 తేదీలలో విజయవాడలో సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాపై ఈ నెల 26,27 తేదీలలో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ సంయుక్త అధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 26,27 తేదీలలో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిథులు హాజరుకాను న్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై పోలీస్, ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వారి వారి అభిప్రాయాలను ఈ సదస్సులో తెలియచేసి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

## సర్వదోషాల నివారణకు శాంతిహోమం
### - లడ్డూలు, నైవేద్యాలకు ఎలాంటి దోషం ఉండదు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం, సర్వదోషాల నివారణకు దేవదేవుని ఆలయంలో ఆగమోక్తంగా శాంతి హోమం నిర్వహించామని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ఇకనుండి లడ్డూప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించ వచ్చని చెప్పారు. ఇటీవల లడ్డూలకు కల్తీ నెయ్యిలో భాగంగా జంతువుల కొవ్వునూనె వాడారనే భక్తుల్లో అపోహలు నెలకొనడంతో, భక్తుల్లో విశ్వాసం పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఉదయం ఆలయంలో మహాశాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ చేపట్టామన్నారు. లడ్డూ ప్రసాదాలపై భక్తుల్లో ఉన్న అపోహలు పక్కన పెట్టాలని ఇఒ కోరారు. లడ్డూప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పున రుద్దరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని బంగారుబావిచెంత ఉన్న యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమా లను టిటిడి నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహా దారుడు మోహనరంగాచార్యులు, 8మంది ఆగమపండితులు, రుత్వికులతో ఈ శాంతి హోమం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు చేపట్టారు. యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం కుంభప్రోక్షణ నిర్వహించి, విశేష నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమతమ ఇళ్ళల్లో దీపారాధనచేసి క్షమామంత్రాలైన "ఓంనమో నారాయణాయ, ఓంనమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" అంటూ పఠించి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ప్రధాన అర్చకులు గోవింద రాజదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణదీక్షితులు, సీతా రామదీక్షితులు, వేద పారాయణదారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల బూందీపోటు, లడ్డూపోటు, లడ్డూవితరణశాల, నెయ్యినిల్వ ట్యాంకర్లు, ఉగ్రాణంలో పంచగవ్యప్రోక్షణ చేసి గత తప్పిదాలను దోషాలను పోగొట్టాలని వేడుకున్నారు.

## నేను తప్పుచేసి ఉంటే..
### దేవుని చెంత మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి ప్రమాణం
### - అడ్డుకున్న పోలీసులు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడిగా.... దైవచింత కలిగిన సేవకుడిగా టిటిడి బోర్డులో రెండు సార్లు ఛైర్మన్‌గా, మూడు సార్లుపాలకమండలి సభ్యుడుగా సేవలందిం చానని, తానుగానీ తప్పుచేసి ఉంటే నేను నాకుటుం బం సర్వనాశనం అయిపోవాలని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉత్కంఠ నడుమ ప్రమాణం చేశారు. పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో తప్పు జరిగి ఉంటే సర్వనాశనం అయిపోతాం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వామిచెంత సేవకుడిగానే తాను సే వలందించానని, సామాన్యభక్తులకే అదిక ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఇటీవల లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ జంతువుల కొవ్వునూనె వాడారనే వివాదంపై ఆయన సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తన అనుచరులతో కలసి జోరువానలోనూ స్వామివారి పుష్కరిణిలోకి దిగి స్నానమాచరించారు. తడిబట్టలతోనే ఆలయం ముందు వచ్చి శ్రీవారికి నమ స్కరించారు. తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలతో కలసి వచ్చిన ఆయన అక్కడ నుండి అఖిలాండం వద్దకు చేరుకున్నారు. కొబ్బరికాయకొట్టి చేతిలో కర్పూరహారతితో స్వామివారి ఆలయం ఎదురుగా నిలబడి ప్రమాణం చేశారు. మహామూర్తి శరణాగతి తండ్రి... సర్వ జగద్రక్షకుడు అయిన వేంకటేశ్వరస్వామి లడూ ప్రసాదాలపై వస్తున్న ఆరోపణలపై కొద్ది రోజులుగా నా మనసు కలతచెందింది. ఇక్కడ క్షుద్రరాజకీయాలు మాట్లాడటం నిషేధం, అపచారం. అయితే ఆలయంలో అత్యంత పవిత్రమైన ప్రసాదాలు, లడ్డు విషయంలో కలంకితమైనది అని కలుషితరాజకీయ మను ష్యులు అత్యంత దారుణంగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించడంతో అక్కడే ఉన్న తిరుమల పోలీసులు వెంటనే స్పందించారు, రాజకీయ వ్యాఖ్యలు చేసిన కరుణాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు కరుణాకర్‌రెడ్డిని అక్కడ నుండి పంపివేశారు. ఆయన గోవిందా...గోవిందా అంటూ అక్కడ నుండి అనుచరులతో కారులో వెళ్ళిపోయారు. చివరకు తిరుపతి అలిపిరి గరుడవిగ్రహం వద్ద మీడియాతో మాట్లాడటానికి పోలీసులు అనుమతించలేదు. తీరా ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈరోజు సాయంత్రం స్వామివారికి తప్పులు ఉంటే నాశ నం అయిపోవాలని వేడుకున్నానని, ఎలాంటి రాజకీయవ్యాఖ్యలు చేయలేదని అన్నారు. అయితే కల్తీనెయ్యి ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి సెంటిమెంట్‌గా ప్రమాణం చేశాడనేది భక్తుల్లో వ్యాఖ్యలు వినిపించాయి.

## స్వల్ప మార్పులతో తెలుగు రాష్ట్రాల రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు
### - పెండింగ్ కేసులతో సహా అప్పగించాలని..
### - తక్షణమే రిలీవ్ చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** తెలుగురాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్లలో పని చేస్తున్న పలువురు చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధజకారులు ఉత్తర్వులు జారీ చేశారు. వారి ఆధీనంలో ఉన్న, పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం స్వాధీనం చేసుకుని తక్షణం బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని ఆదేశించారు. బదిలీలైన చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. జోనల్ ప్రధాన కేంద్రంలో పిసిపిఒ కార్యాలయంలో చీఫ్ ఎస్‌డబ్ల్యూఐగా పని చేస్తున్న వి. సుబ్రహ్మణ్యంను సికింద్రాబాద్ డివిజన్‌కు, పని చేస్తున్న పి.నాగవర్ధనిని హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఒ కార్యాలయంలో పనిచేస్తున్న నాందేడ్ డివిజన్‌కు బదిలీ అయిన మీనాకుమారి, ఖాదర్ వలీలను ప్రస్తుతం విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసి సర్దుబాటు చేశారు. జోనల్ కేంద్రంలోని రైల్వే శిక్షణా సంస్థలో పని చేస్తున్న సిహెచ్ పద్మ రాజును సికింద్రాబాద్ డివిజన్‌కు, నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రవీంద్ర గైక్వాడ్‌ను గుంతకల్లు డివిజన్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పని చేస్తున్న పి.శ్రీనివాసులును జోనల్ రైల్వే శిక్షణా సంస్థకు, పద్మరాజు, రవీంద్ర గైక్వాడ్, పి.శ్రీనివాసులుల బదిలీని డిసెంబర్‌లో జరగ నున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల వరకు వీరిబదిలీని నిలుపుదల చేస్తారు.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-ఖలీల్ జీబ్రాన్

# పెరుగుతున్న ఆత్మహత్యలను నిరోధించలేమా?

***ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 21నవంబర్ 2022న మొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్యపాఠ్యాంశాలను చేర్చడంద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.***

దుంగ జయరాం

మహారాష్ట్ర థానేలో 28యేళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిదో అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందరిని కలచివేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. మనదేశంలో ప్రతి యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబరు 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్‌క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది4.2శాతంఅధికం. ఇదేకాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3శాతం పెరిగింది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4గాఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6శాతంగా ఉంది. 22,746 (13.3శాతం) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.16శాతం), మధ్యప్రదేశ్ 15,386 (9.0శాతం) కర్ణాటక 13,606 (8.0శాతం) పశ్చిమబెంగాల్ 12,669 (7.4 శాతం)లతో తరువాత నాలుగవ స్థానాలలో నిలిచాయి. సగానికిపైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం23 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8శాతం)తో ఏడవ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2 శాతం)తో 9వ స్థానంలోఉంది. ఆత్మహత్యల రేటులో 43.1మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి రెండవ, మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8మరణాలతో వరుసగా ఆరు, పద్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరిస్థానంలో బీహార్ 0.6తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18నుండి30 సంవత్సరాల వయస్సుగల యువకులు 35శాతం ఉన్నారు. ఇది అత్యధిక వాటా 30నుండి45సంవత్సరాల వయస్సుగల పెద్దలు 32 శాతం ఉన్నారు. 2021నుండి 2022 మధ్యకాలంలో ఆత్మ



హత్యలు మిజోరంలో 54.5శాతం అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూకాశ్మీర్‌లో 30.8శాతం, జార్ఖండ్‌లో 19.5 శాతం పెరిగాయి. ఈ శాన్యప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9శాతం క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది. 2021 నుండి 2022మధ్య 28శాతం తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15శాతం, 6.2శాతం, 6.1శాతం తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య యేటా రెండు శాతం పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు నాలుగు శాతం పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044గా ఉంది. ఈ సంఖ్య ముందరి యేడాది 6,654, అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు 1416, మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతిస్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49 శాతం ఈ ఐదురాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతిపాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదోస్థానంలోఉంది. 31.7శాతం కుటుంబ సంబంధిత సమస్యలు, 18.4 శాతం శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8 శాతం వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 శాతం ప్రేమ వ్యవహారాలు, 4.1 శాతం రుణభారం దివాలా, 1.9 శాతం ఉపాధి లేమి, 1.2 శాతం పరీక్షలలో వైఫల్యం, 1.2 శాతం వృత్తిపరమైన సమస్యలు, 1.2శాతం ఆప్తుల మరణాలు, 1.1 శాతం ఆస్తి తగాదాలు, 0.8 శాతం పేదరికం, 0.5 శాతం సామాజిక అపఖ్యాతి, 0.5 శాతం అక్రమ సంబంధాలు, 0.2 శాతం నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4శాతం తెలియని, 10.7శాతం ఇతర కారణాలతో తనువు చాలిస్తున్నారు. వరకట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మరణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మహత్యలలో దాదాపు 77శాతం వృత్తిపరమైన వర్గాలలో జరుగుతున్నాయి. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమమంత్రిత్వశాఖ 21నవంబర్ 2022నమొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యనిరోధక సేవలను ఏర్పాటుచేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ●

## రాక్షసక్రీడను నియంత్రించలేమా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకివస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇన్నేళ్లుగా ఇంతగా సాగుతున్నా ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని నిరోధించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైనసాక్ష్యాలతో వెలుగుచూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి కారకులకు శిక్ష వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని అణచివేసేందుకు నాలుగైదు దశాబ్దాల క్రితమే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. ఈ కారణంగా నిందితులు ఏదోరకంగా బయటపడగలుగుతున్నారు. అందులోనూ నిందితుల్లో ఎక్కువ శాతం రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడం అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండాపోయి నిరాటంకంగా ర్యాగింగ్ జరుగుతున్నది. సీనియర్ల వేధింపులపై 2019- 21 మధ్యకాలంలో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యుజిసి)కి అందిన ఫిర్యాదులు కొద్దిగా తగ్గినట్టు కన్పించినా అది కొవిడ్ విజృంభణ వల్లనేనని తెలుస్తు న్నది. 2022లో యుజిసికి దాదాపు పదకొండువందల ఫిర్యాదులు అందితే 2023 నాటికి అది పన్నెండువందల నలభైకి చేరుకుంది. ఫిర్యాదులు అంది నమోదు చేసిన ఈ ర్యాగింగ్ సంఘటనలు మాత్రమే యుజిసికి అందు తున్నాయి. తమ కాలేజీ గౌరవం కోసం, ఇతర కారణాల వల్లనో యాజమాన్యాలు ర్యాగింగ్ సంఘటనలను కప్పిపుచ్చుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. గతంలో విద్యాసంవత్సరం ఆరంభంలోనే ఇవి జరిగేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యేడాదంతా ఎప్పుడుపడితే అప్పుడు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. అంతెందు కు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థిని ఆత్మ హత్య, వయనాడ్‌లోని వెట్నరి వైద్యవిద్యార్థి సిద్ధార్థ బలవన్మరణం జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగినవే. ర్యాగింగ్ నియంత్రణ విషయంలో విద్యాసంస్థల యాజ మాన్యాలు, ప్రభుత్వాలు అంత కఠినంగా వ్యవహరించ డం లేదనిపిస్తోంది. గత ఆరేళ్లలో దేశంలో రెండు డజన్ల మందికిపైగా మెరికల్లాంటి విద్యార్థులు ఈ రాక్షస క్రీడకు బలయ్యిపోయారు. కొందరు ఏకంగా చదువులకు స్వస్తి చెప్తున్నారు. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు భయం పోగొట్టుకోవడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం. ఆరంభ దశలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక విద్యుత్‌కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీలసాహిత్యం నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. అకారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న తమపిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాలకు గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి ఆలోచించాలి. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక అకృత్యాలకు పాల్పడుతూ ర్యాగింగ్ పేరుతో హింసించే వారిని విద్యార్థులంటే విద్యా ర్థుల లోకానికే అగౌరవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడాని కి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకు వచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమో దించిన ఈ ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించవచ్చు. కిడ్నాప్ చేసినా, లేక ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయావిద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక, వారిని మరొక చోట ఎక్కడా చేర్చుకోరాదని ప్రకటనలో పేర్కొంది. చట్టమైతే చేశారు. కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపించింది. దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. అందుకే ఈ రాక్షసక్రీడ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. శిక్షల శాతాన్ని పరిశీలిస్తే ఏమేరకు చట్టం అమలవుతున్నదో స్పష్టమవుతుంది. రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి, ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, కేసులు అన్నీ నిష్ప్రయోజనమే.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

# అతిశీ సమర్థతకు దక్కిన అరుదైన గౌరవం



డాక్టర్ తిరుణహరి శేషు

ఎమ్మెల్యే అయిన నాలుగు సంవత్సరాలకి, మంత్రి అయిన 18 నెలలకే ఢిల్లీఎనిమిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 43 సంవత్సరాల ఉన్నత విద్యావంతురాలు అతిశీ మర్లేనా సింగ్ దేశవ్యాప్తంగా వార్తలలో నిలిచారు. దక్షిణ ఢిల్లీలోని కల్కాజి శాసనసభ నియోజకవర్గం నుండి 2020లో ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అతిశీ ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్థానంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తన పనితీరుతో అటు ప్రజల్లోనూ, ఇటు పార్టీలోను కీలకనేతగా ఎదిగారు. అదే లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించిన అతిశీ తన సమర్థతను నిరూపించుకున్నారు. లిక్కర్ కుంభకోణంలో కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తున్న సందర్భంలో పెట్టిన కండిషన్స్‌తో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగలేని నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ స్థానంలో అతిశీని లెజిస్లేటివ్ పార్టీనేతగా ఎన్నుకోవడం అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తన సమర్థతకు దక్కిన అరుదైన గౌరవంగానే భావించాలి. అతిశీ ఆమ్ ఆద్మీపార్టీలో కార్యకర్తస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలో 2015లో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అతిశి అప్పటి విద్యాశాఖ మంత్రి మనీష్ సిసోడియాకి సలహాదారుగా పని చేసే సమయంలోనే ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణలు ప్రారంభించింది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్‌లు(బస్తీ దవాఖానలు) మురికివాడలలో ప్రజలకు మౌలిక వసతులకల్పన, మహిళలకి ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయంలాంటి పథకాల రూపకల్పనలో అతిశీ క్రియాశీల కంగా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో అతిశీ భాగస్వామ్యమే తనని ఒక పాపులర్ నాయకురాలుగా నిలబెట్టింది. ఢిల్లీమోడల్ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందటంలో అతిశీ కృషితనని ఒకసమర్థవంతమైన నాయకురాలుగా నిలబెట్టింది. విద్యా, ప్రజాపనులు, పర్యాటక, స్త్రీ శిశుసంక్షేమంలాంటి కీలకమైన శాఖల నిర్వహణలో అతిశీ తనదైన ముద్రవేసిందనేచెప్పాలి. పోటీచేసిన మొదటి ఎన్నికలలోనే 2019తూర్పు ఢిల్లీ లోక్‌సభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓటమి ఎదురైనా 2020శాసనసభ ఎన్నికలలో విజయంసాధించి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె సమర్థత, పనితీరుకి నిదర్శనం. సునీతా కేజ్రీవాల్, గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సోమనాథ్‌భారతి లాంటి వాళ్లని కాదని ముఖ్యమంత్రిగా అతిశీకి అవకాశం ఇవ్వటంతో కేజ్రీవాల్ బిజెపికి గట్టిసవాలే విసిరారని చెప్పాలి. గతంలో నితీష్ కుమార్ బీహార్‌లో జితిన్ రామ్‌మాంజితో చేసిన ప్రయోగం హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లోచంపయ్ సోరెన్‌తో చేసిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో అతిశీతో ఢిల్లీలోకేజ్రీవాల్ చేసిన ప్రయోగం ఎంతవరకు విజయవం తమవుతుందనే చర్చ రాజకీయవర్గాలలో జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారంగా 2025ఫిబ్రవరిలో ఢిల్లీశాసనసభ ఎన్నికలు జరిగే వరకు అంటే మరొక నాలుగు నెలలు అతిశీ ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రజాసమస్యలపైన తక్షణమే స్పందిస్తారనే పేరున్న అతిశీ ఈ నాలుగునెలలో తనమార్క్ పాలనను అందిస్తారనటంలో సందేహంలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీకి విధేయురాలుగా కేజ్రీవాల్‌కి నమ్మినబంటుగా మళ్లీ కేజ్రీవాల్‌ని ఢిల్లీకి ముఖ్యమంత్రిగా చేయటమే మా కర్తవ్యం అనిచెబుతూ ఢిల్లీ ప్రజలకు మరింత మంచిపాలన అందిస్తామనే హామీని కూడా ఇచ్చారు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో మమత బెనర్జీ, అతిశీలు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్ తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు చేపట్టిన అతిశీకి రాబోయే రోజులలో అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రతిష్ట మసకబారిన ఆమ్‌ఆద్మీపార్టీని రాబోయేశాసనసభ ఎన్నికలలో గెలిపించే పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటుప్రతిపక్షాల నుండి వచ్చే విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీప్రతిష్టను నిలబెట్టే బాధ్యతఇప్పుడు అతిశీపైనే ఉన్నది. ఆక్స్‌ఫర్డ్‌లాంటి అత్యున్నత విద్యాసంస్థలో చదువుకున్న ఉన్నత విద్యావంతురాలైన అతిశీకిసవాళ్లు ఎదుర్కోవటంపెద్ద కాష్టంకాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ●



ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ

## ప్రజావాక్కు



### ఒక దేశం ఒకే ఎన్నిక

కేంద్రప్రభుత్వం ఒకదేశం, ఒకే ఎన్నికల విధానానికి అంగీకారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈదిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలాదూరం, సమయం, కృషి అవసరమవుతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహాఎన్నికల్ని ఒకేసారి పూర్తి చేయాలనుకోవడం ఒక ఆదర్శం. అది ఆచరణలో పెట్టడానికి మాత్రం ఇప్పుడున్న వాతావరణం కానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూ కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్రలకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయిసార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చేయగలగడం ఆలోచించగలమా?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మాకంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్ఫలితాలు భయంకరంగా ఉంటున్నాయి. ప్రాంతంఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయిన కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమాన్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్‌పోస్టులను భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదాకల్పించారు. కానీ గురుకులాలలో జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు కల్పించలేదు. గురుకుల లెక్చరర్స్‌లలో చాలా మంది డాక్టరేట్ పట్టభద్రులున్నారు. వారికికూడా గెజిటెడ్ హోదా కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుపయోగంగా 'ఇ-దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100కుపైగా ముఖ్య ప్రాంతాల్లో టిటిడీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'ఇ-దర్శన్' కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు. గత ఐదు సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల శ్రీవారిదర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవ టికెట్‌లు, వసతి గదులు బుకింగ్‌లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శన టికెట్‌ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఊపిరిపీల్చుకుంటున్న శ్రీలంక

శ్రీలంక మళ్లీ ఊపిరిపీల్చుకుంటోంది. మళ్లీ కొత్త అడుగులు వేస్తోంది. లాటిన్ అమెరికా దేశాలలో లాగే ఇక్కడ కూడా ఎర్ర సూరీడు అందలం ఎక్కబోతున్న నేపథ్యంలో కొత్త ఆశలతో కొత్త ఆలోచనలతో తన ప్రయాణం సాగించడానికి శ్రీలంక ఎదురుచూస్తోంది. ఉక్కిరిబిక్కిరి అయిన ఆర్థికవ్యవస్థను, అందువల్ల వచ్చిన జనబాహుళ్య వ్యతిరేకతను తిరిగి నమ్మకంగా మలుచుకోవడం అతిపెద్ద సవాల్. చైనా ఇచ్చిన అప్పుల ఊబిలో పడిన శ్రీలంక ఓడరేవును 99 యేళ్లపాటు లీజుకు ధారాదత్తం చేసి ఇప్పుడు బిత్తర చూపులు చూస్తోంది. ప్రజల నిర్ణయాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వ పాలసీలు రూపకల్పన జరగాలి తప్ప విశృంఖల విచ్చలవిడితనం పనికిరాదు.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలరేటు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

# ప్రకృతి విపత్తులు నేర్పుతున్న పాఠాలు



బోరెడ్డి అయోధ్యరెడ్డి

కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అయ్యాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 40 నుంచి 50సెంటీమీటర్ల వరకు వర్షాలు కురిసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలను ముంచెత్తడంతో పాటుగా, విజయవాడలో ప్రళయం సృష్టించాయి. ఈ వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ కుంభవృష్టి కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో 2.76లక్షల మందిని ముంచివేసింది. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఒక్కో కుటుంబం లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు నష్టపోయింది. భద్రాచలం, మహబూబాబాద్‌లు ముంపు బారినపడి తెలంగాణలో రూ.9వేల కోట్లు నష్టం జరిగినట్టు తేలింది. దీనికి ప్రధాన కారణం అక్రమ కట్టడాలే. బుడమేరు కట్ట నుంచి వంద అడుగుల వరకు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో, నీరు ప్రవహించే దారిలేక విజయవాడ వరదలపాలైంది. సిడ్నీ, బెర్లిన్, న్యూయార్క్, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నా అక్కడ ఎప్పుడూ వరదలు రాలేదు. అందుకు కారణం అక్కడ నదులను ఆక్రమించి నిర్మాణలు చేపట్టకపోవడమే. మనిషి స్వార్థంతో ప్రకృతి నాశనమవుతున్నది. ఆ ప్రకృతి మనిషిపై తిరగబడి ప్రతీకారం తీర్చుకుంటున్నది. దాని ఫలితమే అతివృష్టి, అనావృష్టి. వాతావరణంలో విపరీతమైన మార్పులు విపరీతమైన వేడికి కారణమవుతున్నాయి. విచ్చలవిడిగా చెట్లు నరకడం, దానికి తోడు కాలుష్యాన్ని పెంచడం మనిషి చేస్తున్నాడు. ఇసుక దోపిడీ, గనుల దోపిడీ, విచ్చలవిడిగా భూకబ్జాలు పెరిగిపోయాయి. చెరువులు, నదులు, అడవుల కబ్జాలకు పాల్పడి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మానవుడి స్వార్థానికి అంతులేకుండా పోయింది. దీనికితోడు వాహనాలు, ఫ్యాక్టరీల ద్వారా విపరీతమైన కాలుష్యాన్ని వాతావరణంలోకి వదులుతున్నారు. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ సంభవించి కరవు కాటకాలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యమనేది ప్రపంచానికి పెనుసవాల్‌గా తయారైంది. వాతావరణ మార్పుల కారణంగా దేశంలోని తీరప్రాంత నగరాలకు రానున్న కాలంలో భారీ ముప్పు పొంచి ఉన్నదని బెంగుళూరుకు చెందిన సెంటర్ ఫర్ స్టడీ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) తెలిపింది. ఈ అధ్యయనం ప్రకారం 2030 నాటికి ముంబై 10శాతానికి పైగా మునిగిపోతుంది. కొచ్చిన్, ఉడిపి, మంగళూరు, విశాఖ, పూరీ నగరాలకు ముంపు ముప్పు ఉన్న దని ఈ అధ్యయనం తెలిపింది. పట్టణీకరణ పెరిగిన తరు వాత నగరాలలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. భూముల ధరలు విపరీతంగా పెరగటంతో స్మశానాలు, పార్కులు, నదులు, చెరువులు, ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎక్కువైపోయింది. ఎన్ని చట్టాలున్నా వాటిని పట్టించుకోకుండా నాలాలను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో విపరీతంగా నిర్మాణాలు చేశారు. చెరువుల బఫర్‌జోన్లు ఆక్రమించి కట్టడంవల్ల వర్షాలు కురిసినప్పుడు ఆ నీరు చెరువుల్లోకి పోకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా నగరంలో వర్షం పడితే రోడ్లు చెరువులుగా మారుతున్నాయి. అందుకే ఆక్రమణలతో నాశనమైపోయిన హైదరాబాద్ నగరాన్ని పు



నరుద్ధరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నడుం బిగించారు. రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా)ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ పరిధివరకు దాదాపు 2050చదరపు కిలోమీటర్లు, 27 మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతో పాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈ సంస్థ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారి ఏవీ రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. చెరువు ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రారంభించింది. బడాబాబులకు చెందిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లను కూల్చివేయటంతో వారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. రెండున్నర నెలల వ్యవధిలో పలు ప్రాంతాల్లోని చెరువులు, పార్కుల్లో 262 నిర్మాణాలను నేలమట్టం చేసింది. 111.72 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకుంది. 8 వరకు చెరువులు, పార్కులు రోడ్లపై ఆక్రమణలు తొలగించారు. నగరంలో నాలాలను ఆక్రమించుకోవటం వల్ల వర్షం దిగువకు వెళ్లలేని ప్రదేశాలను గుర్తించి అక్కడ కూల్చివేతలు చేపడతామని హైడ్రా కమిషనర్ తెలిపారు. నగరంలో పెద్ద నాలాలు 390కి.మీ. పొడవున ఉంటే వాటికి అనుబంధంగా మరో 1200 కి.మీ. పొడవున నాలాలున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దాదాపు70శాతం నాలాలపై అక్రమనిర్మాణాలు వెలిశాయి. నాలాలను కాపాడాలని 300 కాలనీలకు చెందినవారు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. జంట జలాశయాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఇప్పటివరకు50 ఫిర్యాదులు అందాయి. ఇవేకాదు, అక్రమ నిర్మాణాలకుఅనుమతులిచ్చినఅధికారులపై ప్రభుత్వం చర్యలకు దిగింది. అటువంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసింది. బడాబాబులు, రాజకీయ నాయకులకు చెందిన ఫామ్‌హౌస్‌లు కూల్చివేయడంతో ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి. అక్రమ కట్టడాల కూల్చివేతలపై ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చడంమానాలి. కూల్చివేతలకు తాము అనుకూలమని చెబుతూనే విమర్శలు చేయటం తగదు. అక్రమ కట్టడాల కూల్చివేతల వల్ల కొంతమందికి తాత్కాలికంగా నష్టం కలిగినా, లక్షలాది మంది ప్రజలకు ఇది మేలు చేస్తుంది. విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని, చెరువులు, నదులు ఆక్రమణలకు గురవుతున్నాయని దశాబ్దాలుగా నిరంతరం చర్చలు, విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. పత్రికల్లో వీటిపై పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. అయినా ఆక్రమణలు ఎక్కడా ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకొని వెళ్తున్నారు. ఆక్రమణలపై చర్యలకు ఎవరూ ఉపక్రమించటం లేదు. పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనేది ఇన్నాళ్లూ నడుస్తున్న చర్చ. దీనికి చెక్ పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రంగంలోకి దింపి అక్రమ కట్టడాల అంతు తేలుస్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లు ఉన్న వాటిలో ఇప్పటికే నివాసం ఉంటున్నట్లయితే ఆ ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ పేదలకు భరోసా ఇచ్చారు. భారతదేశంలో 85 శాతానికి పైగా జిల్లాలు వరదలు, అనావృష్టి, తుఫానుల వంటి ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కొంటాయని ఐపీఇ గ్లోబల్, ఎస్రీ ఇండియా అధ్యయనం తేల్చింది. 2036 నాటికల్లా 147 కోట్ల మంది భారతీయులు వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కొంటారని ఈ నివేదిక హెచ్చరించింది. భూతాపం, కర్బన ఉద్గారాల వల్ల 2100 నాటికి ఎవరెస్టు శిఖరంపై 70.99 శాతం హిమనీనదాలు అదృశ్యమవుతాయని అంచనా. ప్రకృతిని మనం ఇదేవిధంగా నాశనం చేసుకుంటూపోతే మన వినాశనాన్ని మనమే తెచ్చుకున్నట్లవుతుంది. కనుక ఈ విధ్వంసాన్ని ఆపటానికి అందరూ నడుం బిగించాలి. ప్రకృతి వనరులను కాపాడటానికి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలను అన్ని పార్టీలు, ప్రజలు స్వాగతించాలి. నాకెందుకంటే.. నాకెందుకంటూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించకుండా ఈ నగరం మనదంటూ అందరూ ముందుకొచ్చి నగర పరిరక్షణ కోసం కృషి చేయాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రజలు మెచ్చే పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** ప్రజలు ఏ ఉద్దేశ్యంతో కూటమి నాయకత్వానికి అధికారం ఇచ్చారు వారి ఆశయాలు ఆలోచనలు నెరవేర్చే దిశగా ముందుకు వెళుతున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం మంత్రి నాదెండ్ల



మనోహర్ వార్డుల్లో పర్యటించారు. గంగానమ్మపేటలోని పాత శివాలయం సెంటర్ నుండి ప్రారంభమైన వార్డు పర్యటనలు మంత్రి నాదెండ్ల మనోహర్ పలువురు వ్యాపారులను పరామర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ద్వారా వంద రోజుల పాలన, అందించిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల ఆశీస్సులు అందుకున్నారు. చిరు వ్యాపారులను పలకరిస్తూ పెన్షన్ పంపిణీ, పెంచిన విధానాన్ని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యార్డు రద్దు, అమరావతి రాజధాని నిర్మాణం, నిర్ణయాలను అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించారు. పలు కూడళ్ళలో మంత్రి మనోహర్‌కు ప్రజలు సాదర స్వాగతం పలికారు. జైన్ టెంపుల్ ప్రాంగణంలో జైన్ సోదరులు పలు అంశాలు మంత్రితో మాట్లాడారు. గాంధీచౌక్, బోస్‌రోడ్డు మీదుగా మంత్రి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, డిఎస్పీ బి.జనార్ధనరావు, విభాగాల అధికారులు, పలువురు వార్డు కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి సమగ్ర చర్యలు : కమీషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** నగరంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇస్తున్న అర్జీలను క్షేత్రస్థాయి అధికారులు నేరుగా పరిశీలించి,అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు



స్పష్టంచేశారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడు తూ ప్రతి సోమవారం గత వారం అందిన అర్జీల పరిష్కారాలపై సమీక్షా చేసామని,కనుక ప్రతి అర్జీ సమగ్రం గా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.క్షేత్రస్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్ళి పరిశీలించి పరిష్కారానాకి కృషిచేయాలన్నారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 58ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18,ఇంజనీరింగ్ విభాగం 18,రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం11, అకౌంట్స్ విభాగానికి 6, ఉపాసెల్ 1 చొప్పున ఫిర్యాదులు అందాయని వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ రాంబాబు,ఎంహెచ్ఓ మధుసూదన్,ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు,ఏసిపిలు,ఈఈలు,ఆర్ఓలు,ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కి సంఘీభావం తెలిపిన జనసైనికులు

**పెదకాకాని,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్‌కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పెదకాకాని గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలో జనసేన నాయకులుపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తిరుపతి లడ్డూ




తయారి విషయంలో కల్తీ నెయ్యి వాడి అపవిత్రత మూట గట్టిన గత వైసిపి ప్రభుత్వం, ఇది జరగటం చాలా భాధకరం పవన్ కళ్యాణ్‌చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దత్తుగా రాష్ట్రం అంతటా జనసేన నాయకులు, సంఘీభావం తెలుపుతూ కార్యక్ర మాలు చేపట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు, మునగ గోపిచంద్, సిద్ధు,గుమ్మాల శివన్నారాయణ కంకణాల గోపిశంకర్,పుప్పాల రాంబాబు,తడవర్తి అప్పారావు,గుమ్మడి అరవింద్,దిరిశాల శంకరరావు,తోకల మురళి,చిన్న,సోమిశెట్టి పాండు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు ఇన్‌చార్జి ఫైనాన్స్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ ఫైనాన్స్ ఆఫీసర్‌గా డిప్యూటీ రిజిస్ట్రార్ ఏ.వేంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈమేరకుసోమవారం ఉపకులపతి ఆచార్య గంగాధరరావు ఆదేశాలు జారీ చేశారు.వాటి ప్రకారం ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు ఇచ్చారు.అనంతరం విసి గంగాధరరావు వెంకటేశ్వర్లుకు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



డిప్యూటీ రిజిస్ట్రార్‌గా ఉన్న తనకు ఫైనాన్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని విధుల నిర్వహణ పట్ల చిత్తశుద్ధితో పనిచేసి వర్సిటీ అభివృద్ధిలో భాగస్వామిగా నిలుస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు విసి గంగాధరరావు,రెక్టార్ రత్నషీలా మణి,రిజిస్ట్రార్ సింహాచలంకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంలో వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు,జాయింట్ రిజిస్ట్రార్ సత్యవతి,సూపరింటెండెంట్ భానుప్రసాద్,ఇంజనీర్ కుమార్ రాజా,సిఈ ఆలపాటి శివప్రసాదరావు,నేలపాటి నాగేశ్వరరావు,వై.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సోమవారం మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలంలోని బృగు బండ గ్రామంలో పోనూరి



పేరయ్య సోమవారం మొక్కుబడి కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా తీర్థ ప్రసాదాల ను స్వీకరించారు. నియోజక వర్గ ప్రజలందరూ సుఖ శాంతులతోఉండాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

**గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, నండూరు శివారు ఇటికంపాడు గ్రామం, డోర్ నెం.1-113 కాపురస్తుడు అయిన పాలెపు వెంకటేశ్వరరావు, పాలెపు రవికిరణ్ గార్ల పేరిట జాయింట్‌గా రిజిష్టర్ కాబడిన ద.నెం.2060/1996రుగా దస్తావేజులు గోపాపురం గ్రామ డి.నెం.232-2ఎ/రు దాఖలా య.0.50సెంట్లు శేరీ మాగాణి భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజులు ద.నెం. 2060/1996 పొన్నూరు వస్తుండగా పోయినవి. దొరికినవారు సం.చి. 9618849846.**

# గుంటూరు వార్త



# ఏసిఈ గా ఎన్.యోబు నియామకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** వర్సిటీకి సంబంధించి అదనపు పరీక్షల నియంత్రాణాధికారి (ఏసిఈ) గా ఎన్.యోబు నియమితులయ్యారు.ఈ మేరకుసోమవారం ఉపకులపతి ఆచార్య గంగాధరరావు నియమక ఉత్తర్వులు జారీచేశారు.అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు.డిప్యూటీ రిజిస్ట్రార్‌గా వర్సిటీ అభివృద్ధిలో తనవంతుకృషి చేసిన యోబు దాదాపు అన్ని విభాగాల్లో పనిచేశారు.సుదీర్ఘ కాలం ఉద్యోగిగా విధులు నిర్వహిస్తు వర్సిటీ ఉద్యోగుల్లో తలలో నాలుకగా నిలిచారు.విధుల విషయంలో ఖచ్చితంగా ఉండే యోబు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా నియమితులవడం వర్సిటీ ఉద్యోగులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఈ సందర్భంగా యోబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అదనపు పరీక్షల నియంత్రణాధికారి గా నియమించినందుకు ఉపకులపతి ఆచార్య గంగాధరరావు,రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లకు కృతజ్ఞతలు తెలిపారు.విధుల నిర్వహణలో శక్తివంచన లేకుండా కృషిచేసి వర్సిటీ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలోప్రజలు అందించే ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళితే అందుకు సంబంధిత అధికారికి సంజాయిషీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాధ్,డిఆర్ఓ పెద్ది రోజా,డిప్యూటీ కలెక్టర్ గంగరాజు,ఆర్డీఓ శ్రీకర్ ప్రజల నుంచి 264ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువులోపు ఎట్టి పరిస్థితుల్లోను పరిష్కరిం చాల్సి ఉందనవ సూచించినప్పటికీ ఎక్కువగా రెవెన్యూ,పంచాయితీ రాజ్,జిఎంసి కి సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ధరఖాస్తులను 24,48గంటల్లోపు పరిష్కరిం చాల్సి వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు శాఖల వారీగా వివరాలు ముందస్తుగా అందిస్తున్నప్పటికి వాటిని సకాలంలో పరిష్కరించ కుండా పోవడం వల్ల బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళుతున్నా యన్నారు. సిటిజన్ సంతృప్తి జిల్లాలో 77శాతంగా ఉందన్నారు.సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమీక్షిస్తూ ఫిర్యాదుల పరిష్కారంలో సమయపాలన ఖచ్చితంగా పాటించాల న్నారు.కలెక్టరేట్ లో సోషల్ మీడియా టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు సోషల్ మీడియాలో వచ్చిన కంటెంట్‌కు సమాధానం కోరినప్పుడు వారికి సరైన సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో సిపిఓ శేషశ్రీ,పిడి హౌసింగ్ వేణుగోపాల్,ఏడి చేనేత,జౌళి శాఖ వనజ,డిఎస్ఓ కోమలిపద్మ, పంచాయితీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రవీంద్ర,మత్స్య శాఖ ఏడి గాలి దేముడు, జిల్లా ఉపాధి కల్పనాధికారి రఘు,ఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ వజ్రశ్రీ,ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





**IndusInd Bank**

## ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

డోర్ నెం. 1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్ధన్ ఛాంబర్స్, బేగంపేట, హైదరాబాద్-500016, ఫోన్ : (040) 40916229

### Appendix - IV (Rule8(1)) స్వాధీన ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ **ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్** వారి అధికృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు క్రింది తెలిపిన డిమాండ్ నోటీసులుజారీచేస్తు క్రింద తెలిపిన ఋణగ్రహీతలను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును మరియు భవిష్య వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు ఋణగ్రహీతలు బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద ఇతను / ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ క్రింద తెలిపిన ఆస్తులను ఈ క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించునుది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన బకాయి మొత్తము మరియు వడ్డీ క్రింద వర్తించును.

సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం నియమాలను అనుసరించి మీకు సంబంధింత కాలంలోగ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా ఋణగ్రహీతను కోరడమైనది.

| ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు | |
|---|---|
| ఋణగ్రహీత : మెసర్స్ లక్ష్మి వల్లభ ఎక్స్‌పోర్ట్స్ మరియు హామీదారులు : శ్రీ అక్కిశెట్టి బాబూరావు, శ్రీమతి అక్కిశెట్టి సుజాత మరియు కుమారి అక్కిశెట్టి రమాశ్రీ | ఋణగ్రహీత : మెసర్స్ రమా సత్యదేవ చిల్లీస్ మరియు హామీదారులు : శ్రీ అక్కిశెట్టి బాబూరావు, శ్రీమతి అక్కిశెట్టి సుజాత మరియు కుమారి అక్కిశెట్టి రమాశ్రీ |
| డిమాండ్ నోటీసు తేది : 27-06-2024 | డిమాండ్ నోటీసు తేది : 27-06-2024 |
| తేది. 31-05-2024 నాటికి బకాయి మొత్తం : రూ॥ 8,84,18,216.47 పై॥లు (అక్షరములా ఎనిమిది కోట్ల ఎనభై నాలుగు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పదహారు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) తేది. 01-06-2024 నుండి డాక్యుమెంట్ రేటుతో భవిష్య వడ్డీ మరియు ఖర్చులతో సహా | తేది. 31-05-2024 నాటికి బకాయి మొత్తం : రూ॥ 7,64,85,386.39 పై॥లు (అక్షరములా ఏడు కోట్ల అరవై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) తేది. 01-06-2024 నుండి డాక్యుమెంట్ రేటుతో భవిష్య వడ్డీ మరియు ఖర్చులతో సహా |

**స్వాధీనత తేది. 19-09-2024**

**మెసర్స్ లక్ష్మి వల్లభ ఎక్స్‌పోర్ట్స్ మరియు మెసర్స్ రమా సత్యదేవ చిల్లీస్‌కు చెందిన ఉమ్మడి స్థిరాస్తి వివరములు**

**స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.5432/2010, తేది. 29-07-2010) షెడ్యూలు -ఎ :** గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, 8వ లైన్, శ్యామలానగర్, సర్వే చేయబడని డోర్ నెం. 216/1, మరియు 217లో ఎకరా 2.60 సెంట్లు, డోర్ నెం. 223, ఎకరా 8.30 సెంట్లు, నల్లపాడు గ్రామంలో తూర్పు రోడ్డు భాగాన 30.55 చ॥గ॥లు మరియు 580.56 చ॥గ॥ల విస్తీర్ణంలో లక్ష్మి వల్లభ హైట్స్ **హద్దులు :** తూర్పు : 30 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్, దక్షిణం : మాకినేని లక్ష్మయ్య గారికి చెందిన ఆస్తి, పడమర : పాపినేని సాంబశివరావు గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : చేబ్రోలు శివరామకృష్ణయ్య గారికి చెందిన ఆస్తి.

ఈ హద్దులలో 580.56 చ॥గ॥లు లేదా 485.42 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులు మరియు అనుబంధాలు మొదలైన వాటితో సహా

**షెడ్యూలు -బి :** 97.86 చ॥గ॥లు లేదా 81.82 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు భాగంలో 'ఎ' షెడ్యూలు స్థలం మరియు డూప్లెక్స్ ఫ్లాట్ నెం. 2తో పాటు "లక్ష్మి వల్లభ హైట్స్" యొక్క గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులలో 2330 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు రెండు కార్ పార్కింగ్‌లు అన్ని కామన్ ఏరియాలతో కలిపి. **హద్దులు :** తూర్పు : కామన్ కారిడార్, ఉమ్మడి లిఫ్టు మరియు ఉమ్మడి మెట్లు, దక్షిణం : గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా, పడమర : గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా, ఉత్తరం : గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా.

ఈ హద్దులలో సెమీ-ఫినిష్డ్ డూప్లెక్స్ ఫ్లాట్ నెం. 2, "లక్ష్మి వల్లభ హైట్స్" యొక్క గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో సౌలభ్యం మరియు ఉపకరణాలు మొదలైన అన్ని హక్కులతో పాటు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో రెండు కార్ పార్కింగ్‌లతో సహా.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం. 2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.2597/2012, తేది. 19-01-2012)** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌డిస్ట్రిక్ట్, ప్రస్తుతం నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామంలో ప్లాట్ నెం.7లో విక్రేతకు హక్కు ఉంది. గుంటూరు టౌన్ సర్వేయర్ ప్రకారం అంకిరెడ్డిపాలెం గ్రామం, డోర్ నెం. 149/1ఎ1, ప్లాట్ నెం. 7 స్థలం బహుమతిగా ఇవ్వబడింది. (ఆస్తి దగ్గర డోర్ నెం. 25-16-272) హద్దులు : తూర్పు : ఉడముల కోటిరెడ్డి వగైరాల స్థలం, దక్షిణం : ప్లాట్ నెం. 6 యొక్క స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : వాగు.

ఈ సరిహద్దులలో 730.5 చ॥గ॥లు లేదా 610.78 చ॥మీ॥ల స్థలం అన్ని ఇతర సౌకర్యాలు, షీటెడ్ గొడౌన్‌తో పాటు

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం. 3 : ఐటమ్ నెం.1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.3652/2003, తేది. 25-07-2003)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామంలో డి.నెం. 162/సి మరియు 170లో పట్టణ సర్వే జరగలేదు మరియు యుఎల్‌సి గుంటూరు సర్వే అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 162/సి1లో 311 చ॥గ॥ల విస్తీర్ణంలో విక్రేతకు విక్రయించిన స్థలం. **హద్దులు :** తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్, దక్షిణం : వుగ్గిరాల ఉదయ చంద్రరావు నుండి కొనుగోలుదారు కొనుగోలు చేసిన స్థలం, పడమర : దొడ్డి యతిరాజుల నాయుడు గారికి చెందిన స్థలం, ఉత్తరం : గుంటూరు - మద్రాస్ గ్రాండ్ ట్రంక్ రోడ్.

ఈ సరిహద్దులలో 311 చ॥గ॥లు లేదా 260.02 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.3653/2003, తేది. 25-07-2003)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామంలో డి.నెం. 162/సి మరియు 170లో పట్టణ సర్వే జరగలేదు మరియు యుఎల్‌సి గుంటూరు సర్వే అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 162/సిలో 274 చ॥గ॥ల విస్తీర్ణంలో విక్రేతకు విక్రయించిన స్థలం. **హద్దులు :** తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్, దక్షిణం : ముప్పాళ్ల రామమోహన్ గారి యొక్క స్థలం, పడమర : దొడ్డి వెంకటేశ్వర్లు గారికి చెందిన స్థలం, ఉత్తరం : సందు సీతారామస్వామి గారి స్థలం.

ఈ సరిహద్దులలో 274 చ॥గ॥లు లేదా 229.09 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం. 4 : ఐటమ్ నెం.1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు సేల్ సర్టిఫికేట్ నెం.234/2008, తేది. 23-01-2008)** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం ఏరియా, డి.నెం. 168/3, ఎకరా 2.60 సెంట్లు మరియు గుంటూరు అర్బన్ ల్యాండ్ సీలింగ్ సర్వే ప్రకారం డి.నెం. 168/3ఎ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.4 లో 401.3/4 చ॥గ॥లు లేదా 335.90 చ॥మీ॥ల స్థలం. **హద్దులు :** తూర్పు : ప్రవేశం మరియు ఎగ్రెస్ కొరకు మిగలిన పాసేజ్, దక్షిణం : కనకపాటి తులసమ్మ యొక్క ఆస్తి, పడమర : కాశీ అన్నపూర్ణమ్మ & అక్కిశెట్టి బాబూరావు యొక్క ప్లాట్ నెం.8, ఉత్తరం : అక్కిశెట్టి బాబూరావు గారికి చెందిన ఆస్తి.

ఈ సరిహద్దులలో 401.3/4 చ॥గ॥లు లేదా 335.90 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం. 4 : ఐటమ్ నెం2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు సేల్ సర్టిఫికేట్ నెం.235/2008, తేది. 28-11-2008) 1వ ఐటమ్ :** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం ఏరియా, డి.నెం. 168/3, ఎకరా 2.60 సెంట్లు మరియు గుంటూరు అర్బన్ ల్యాండ్ సీలింగ్ సర్వే ప్రకారం డి.నెం. 168/3ఎ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.4 లో మొత్తం 401.50 చ॥గ॥ల స్థలంలో దక్షిణం వైపున 200.3/4 చ॥గ॥లు విస్తీర్ణం **హద్దులు :** తూర్పు : ప్రవేశం మరియు ఎగ్రెస్ కొరకు మిగలిన పాసేజ్, దక్షిణం : బైరెడ్డి శ్రీనివాస్ యొక్క ఆస్తి, పడమర : కొనుగోలుదారునికి చెందిన ఆస్తి (దస్తావేజు ప్రకారం చెన్నంశెట్టి హరిబాబు) , ఉత్తరం : క్రింది పేర్కొన్న 2వ ఐటమ్ ఆస్తి.

ఈ సరిహద్దులలో 200.3/4 చ॥గ॥లు లేదా 167.84 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

**2వ ఐటమ్ :** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం ఏరియా, డి.నెం. 168/3, ఎకరా 2.60 సెంట్లు మరియు గుంటూరు అర్బన్ ల్యాండ్ సీలింగ్ సర్వే ప్రకారం డి.నెం. 168/3ఎ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.4 లో మొత్తం 401.50 చ॥గ॥ల స్థలంలో ఉత్తరం వైపున 200.3/4 చ॥గ॥లు విస్తీర్ణం **హద్దులు :** తూర్పు : ప్రవేశం మరియు ఎగ్రెస్ కొరకు మిగలిన పాసేజ్, దక్షిణం : పైన పేర్కొన్న 1వ ఐటమ్ ఆస్తి. పడమర : కొనుగోలుదారునికి చెందిన ఆస్తి (దస్తావేజు ప్రకారం చెన్నంశెట్టి హరిబాబు) , ఉత్తరం : కొనుగోలుదారునికి చెందిన ఆస్తి (దస్తావేజు ప్రకారం చెక్కా ప్రభాకర్)

ఈ సరిహద్దులలో 200. 3/4 చ॥గ॥లు లేదా 3167.84 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో. మొత్తం రెంటు ఐటమ్‌లు: 401.50 చ॥గ॥ లు లేదా 335.70 చ॥మీ॥లు మాత్రమే)

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.3 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు సేల్ సర్టిఫికేట్ నెం.8398/2007, తేది. 13-12-2007)** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 168/2, ఎకరా 1.00 సెంట్లులో 1454 చ॥గ॥లలో 727 చ॥గ॥ల విస్తీర్ణంలో విక్రేతకు హక్కు ఉన్న ఉత్తరం వైపు సగభాగం స్థలం విక్రయించబడినది. హద్దులు : తూర్పు : దాసరి సుగుణవతమ్మ మరియు చెంచయ్య గారి ఆస్తి, దక్షిణం : అమ్మకందారుని భూమి, పమడర : 18 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : రాయపాటి జితేంద్ర యొక్క స్థలం.

ఈ సరిహద్దులలో 363. 1/2 చ॥గ॥లు లేదా 303.93 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.4 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు సేల్ సర్టిఫికేట్ నెం.8060/2007, తేది. 26-11-2007)** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 168/2, ఎకరా 1.00 సెంట్లులో 1454 చ॥గ॥లలో 727 చ॥గ॥ల విస్తీర్ణంలో విక్రేతకు హక్కు ఉన్న దక్షిణం వైపు సగభాగం స్థలం విక్రయించబడినది. **హద్దులు :** తూర్పు : దాసరి సుగుణవతమ్మ మరియు చెంచయ్య గారి ఆస్తి, దక్షిణం : అమ్మకందారుని భూమి, పమడర : 18 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : కొనుగోలుదారుని భూమి.

ఈ సరిహద్దులలో 363. 1/2 చ॥గ॥లు లేదా 303.93 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.5 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు దస్తావేజు నెం.8583/2012, తేది. 27-08-2012)** గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 168/2, 3,303.4 చ॥గ॥ల స్థలంలో పట్టణ సర్వే జరగలేదు 1651.7 చ॥గ॥ల స్థలంలో పశ్చిమవైపు ఉన్న ఆస్తిపై విక్రేతకు హక్కు వుంది **హద్దులు :** తూర్పు : అమ్మకం దారుని స్థలం, దక్షిణం : చెక్కా కృష్ణమూర్తి నుండి ఇతరులు కొన్న భూమి, పమడర : అడపా శేషయ్య యొక్క ఆస్తి, ఉత్తరం : బొలిశెట్టి లక్ష్మీనరసమ్మ, శక్తి సాంబయ్యమ్మ మరియు పై వ్యక్తుల కొరకు 33 అ॥ల రోడ్ లోపలికి మరియు ఆక్రమణకు వదిలివేయబడినది.

ఈ సరిహద్దులలో 1651.7 చ॥గ॥లు లేదా 1381.06 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం. 1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా మరియు శ్రీమతి అక్కిశెట్టి సుజాత భర్త అక్కిశెట్టి బాబురావు గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు దస్తావేజు నెం.6411/2008, తేది. 01-12-2008)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామంలో డి.నెం. 168/3లో పట్టణ సర్వే జరగలేదు ప్లాట్ నెం.8లో 658.1/2 చ॥గ॥లు విస్తీర్ణంతో విక్రేతకు హక్కు ఉంది. **హద్దులు :** తూర్పు : అక్కిశెట్టి బాబూరావు యొక్క ప్లాట్ నెం.3 స్థలం, దక్షిణం : చండూరు సుబ్బారావు యొక్క ప్లాట్ నెం. 9 స్థలం, పడమర : 18 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : అక్కిశెట్టి బాబూరావు మరియు అక్కిశెట్టి సుజాత యొక్క ప్లాట్ నెం.7 స్థలం.

ఈ సరిహద్దులలో 658 1/2 చ॥గ॥లు లేదా 550.59 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం. 2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా మరియు శ్రీమతి అక్కిశెట్టి సుజాత భర్త అక్కిశెట్టి బాబురావు గారి యొక్క ఆస్తి (రిజిష్టర్డు దస్తావేజు నెం.2558/2010, తేది. 12-04-2010)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అంకిరెడ్డిపాలెం గ్రామంలో డి.నెం. 168/3లో పట్టణ సర్వే జరగలేదు ఎకరా 2.06 సెంట్లులో ప్లాట్ నెం.6 & 7లో 1312 చ॥గ॥లు విస్తీర్ణంతో విక్రేతకు హక్కు ఉంది. **హద్దులు :** తూర్పు : చక్కా శ్రీహరినాధ్ కుమార్ నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, దక్షిణం : అమ్మకందారుని యొక్క ప్లాట్ నెం. 8 స్థలం, పడమర : 18 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : అమ్మకందారుని స్థలం.

ఈ సరిహద్దులలో 1312 చ॥గ॥లు లేదా 1097 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.6 : ఐటమ్ నెం.1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.7759/2011, తేది. 29-07-2011)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం డోర్ నెం. 31/ఎ, సమానమైన వార్డు నెం. 18, బ్లాక్ నెం. 21, టి.యస్ నెం. 1715 లో విక్రేతకు 750 చ॥గ॥ల స్థలంలో హక్కు ఉంది. 150 చ॥గ॥ల విస్తీర్ణంలో దక్షిణం వైపున స్థలం విక్రయించబడింది. **హద్దులు :** తూర్పు : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, పడమర : వైట్ హౌస్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : చిల్లర సుబ్బారావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం.

ఈ సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.7760/2011, తేది. 29-07-2011)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం డోర్ నెం. 31/ఎ, సమానమైన వార్డు నెం. 18, బ్లాక్ నెం. 21, టి.యస్ నెం. 1715 లో విక్రేతకు 750 చ॥గ॥ల స్థలంలో హక్కు ఉంది. 150 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తర దక్షిణం వైపున స్థలం విక్రయించబడింది. **హద్దులు :** తూర్పు : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : చిల్లర సుబ్బారావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం. పడమర : వైట్ హౌస్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : కొంతం శ్రీనివాసరావు, వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం.

ఈ సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.3 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.7761/2011, తేది. 29-07-2011)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం డోర్ నెం. 31/ఎ, సమానమైన వార్డు నెం. 18, బ్లాక్ నెం. 21, టి.యస్ నెం. 1715 లో విక్రేతకు 750 చ॥గ॥ల స్థలంలో హక్కు ఉంది. 150 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తర దక్షిణం వైపున స్థలం విక్రయించబడింది. **హద్దులు :** తూర్పు : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : అక్కిశెట్టి బాబూరావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం. పడమర : వైట్ హౌస్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : మారాబత్తుని వెంకటరావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం.

ఈ సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.4 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.7762/2011, తేది. 29-07-2011)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం డోర్ నెం. 31/ఎ, సమానమైన వార్డు నెం. 18, బ్లాక్ నెం. 21, టి.యస్ నెం. 1715 లో విక్రేతకు 750 చ॥గ॥ల స్థలంలో హక్కు ఉంది. 150 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపున స్థలం విక్రయించబడింది. **హద్దులు :** తూర్పు : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : కొంతం శ్రీనివాసరావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం. పడమర : వైట్ హౌస్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : 13 అ॥లు కొంతవరకు విశాలమైన రోడ్డు మరియు కొంతవరకు గోపిశెళ్ళ విజయలక్ష్మి ఇల్లు.

ఈ సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.5 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.7762/2011, తేది. 29-07-2011)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం డోర్ నెం. 31/ఎ, సమానమైన వార్డు నెం. 18, బ్లాక్ నెం. 21, టి.యస్ నెం. 1715 లో విక్రేతకు 750 చ॥గ॥ల స్థలంలో హక్కు ఉంది. 150 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తర దక్షిణం వైపున స్థలం విక్రయించబడింది. **హద్దులు :** తూర్పు : వైట్ హౌస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : మారాబత్తుని వెంకటరావు వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం. పడమర : వైట్ హౌస్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : అక్కిశెట్టి సుజాత వగైరాలు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం.

ఈ సరిహద్దులలో 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం.7 : ఐటమ్ నెం. 1 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.2244/2000, తేది. 27-07-2000)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 260/బిలో 822 చ॥గ॥ల స్థలం. **హద్దులు :** తూర్పు : శిష్ట ప్రభాకర శాస్త్రి వగైరాల ఆస్తి, దక్షిణం : డొంకెన నాగేశ్వరరావు యొక్క భూమి, పడమర : పూసపాటి వీరభాస్కర హనుమంతరావు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, ఉత్తరం : రోడ్.

ఈ సరిహద్దులలో 822 చ॥గ॥లు లేదా 687.30 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.2 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.2243/2000, తేది. 27-07-2000)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 260/బిలో 548 చ॥గ॥ల స్థలం. **హద్దులు :** తూర్పు : మోదుకూరు వరలక్ష్మి వగైరాల నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, దక్షిణం : డొంకెన నాగేశ్వరరావు యొక్క భూమి, పడమర : గంపా రవి నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, ఉత్తరం : రోడ్

ఈ సరిహద్దులలో 548 చ॥గ॥లు లేదా 458.20 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.3 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.2239/2000, తేది. 27-07-2000)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 260/బిలో 283 చ॥గ॥ల స్థలం. **హద్దులు :** తూర్పు : గంపా రవి నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, దక్షిణం : డొంకెన నాగేశ్వరరావు యొక్క భూమి, పడమర : సర్కారు రోడ్, ఉత్తరం : రోడ్

ఈ సరిహద్దులలో 283 చ॥గ॥లు లేదా 236.36 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఐటమ్ నెం.4 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా గారి యొక్క ఆస్తి (దస్తావేజు నెం.2242/2000, తేది. 27-07-2000)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 260/బిలో 274 చ॥గ॥ల స్థలం. **హద్దులు :** తూర్పు : పూసపాటి వీరభాస్కర హనుమంతరావు గారి నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, దక్షిణం : డొంకెన నాగేశ్వరరావు యొక్క భూమి, పడమర : కవిరాట్ సూర్య ప్రకాశ్‌రావు నుండి వెండి కొనుగోలు చేసిన స్థలం, ఉత్తరం : రోడ్

ఈ సరిహద్దులలో 274 చ॥గ॥లు లేదా 229.09 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం.8 : శ్రీమతి అక్కిశెట్టి సుజాత, భర్త అక్కిశెట్టి బాబూరావు (దస్తావేజు నెం.2602/2012, తేది. 29-02-2012)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 168/2లో 1454 చ॥గ॥లలో 727 చ॥గ॥ల విస్తీర్ణంలో విక్రేతకు హక్కు ఉన్నది. **హద్దులు :** తూర్పు : దాసరి సుగుణమ్మ మరియు చెంచయ్య యొక్క ఆస్తి, దక్షిణం : అక్కిశెట్టి బాబూరావు ఆస్తి, పడమర : 18 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : బొలిశెట్టి లక్ష్మీనరసమ్మ యొక్క ఆస్తి.

ఈ సరిహద్దులలో 727 చ॥గ॥లు లేదా 607.84 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం.9 : శ్రీమతి అక్కిశెట్టి సుజాత, భర్త అక్కిశెట్టి బాబూరావు (దస్తావేజు నెం.7491/2013, తేది. 30-10-2013)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం శివారు, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 174లో 4037 చ॥గ॥లలో పట్టణ సర్వే జరగలేదు 1527.3/9 చ॥గ॥ల విస్తీర్ణంలో అమ్మకందారుని హక్కు ఉన్న స్థలంలో దగ్గర డోర్ నెం.25-25-49, అసెస్‌మెంట్ నెం. 145521 తో కూడిన చిల్లీ మిల్లు షీటెడ్ గొడౌన్, **హద్దులు :** తూర్పు : కోట సాంబశివరావు యొక్క ఆస్తి, దక్షిణం : డొంక, పడమర : అడపా చనవెంకటస్వామి యొక్క భూమి, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

ఈ సరిహద్దులలో 727 చ॥గ॥లు లేదా 607.84 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం.10 : కుమారి అక్కిశెట్టి రమాశ్రీ తండ్రి అక్కిశెట్టి బాబూరావు యొక్క ఆస్తి (దస్తావేజు నెం.1237/2013, తేది. 06-02-2013)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం, లాలుపురం గ్రామ పంచాయితీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 285/ఎ లో ఎకరా 1.09 సెంట్లులో ఎకరా 0.47 సెంట్ల భూమిని విక్రయించినారు. **హద్దులు :** తూర్పు : గాదే అప్పారావు, తలారి కోటయ్య, మెట్టల వెంకటసుబ్బయ్య వగైరాల యొక్క భూమి, దక్షిణం : పెద్దముల్లు మల్లేశ్వర వరప్రసాదరావు యొక్క భూమి, పడమర : విడదల వెంకటప్పయ్య వగైరాల భూమి, ఉత్తరం : సర్కారు డొంక.

ఈ సరిహద్దులలో ఎకరా 0.47 సెంట్లు లేదా0.190 హెక్టార్ల భూమి అన్ని ఈజిమెంట్ హక్కులతో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

**ఆస్తి నెం.11 : శ్రీ అక్కిశెట్టి బాబూరావు తండ్రి అక్కిశెట్టి వెంకయ్యా యొక్క ఆస్తి (దస్తావేజు నెం.4422/2014, తేది. 24-04-2014)** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామం, పట్టా నెం. 314, డి.నెం. 189, గుంటూరు మండలం సర్వేయర్ ఎఫ్.ఎల్.ఆర్. 710/2013, తేది. 10-08-2013 రీ సర్వే ప్రకారం అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 189/బి, ఎకరా 2.13 సెంట్ల విస్తీర్ణంలో మరియు దాని నుండి పశ్చిమ వైపు ఎకరా 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : ఇతరుల భూమి, దక్షిణం : డొంక, పడమర : చల్లా కనకయ, కృష్ణారావు ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

ఈ సరిహద్దులలో 4840 చ॥గ॥లు లేదా 4046.72 చ॥మీ॥ల ఖాళీ స్థలం అన్ని ఈజిమెంట్ హక్కులతో.

ఆస్తి యజమాని శ్రీ అక్కిశెట్టి బాబూరావు 2507 చ॥గ॥ల భూమిని విక్రయించారు. 822 చ॥అ॥ల అంతర్గత రోడ్ల నిర్మాణానికి, మిగిలిన 1511 చ॥గ॥ల విస్తీర్ణం ఆస్తి పైన చెప్పిన హద్దులలో.

*భవనాలు మరియు నిర్మాణాలతో పాటు నిర్మించబడిన / నిర్మించబోయే దానికి జోడించబడిన అన్ని స్థిరమైన మరియు ఫిట్టింగ్‌లు.

తేది. 19-09-2024.
ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

# ప్రజల ఆకాంక్షలు అందుకునేలా ప్రజాపాలన

## -త్వరలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ -ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే జూలకంటి

**రెంటచింతల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను గాడిలో పెట్టే అనుభవమున్న నాయకత్వం కావాలని కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. మండలంలోని పశర్లపాడులో సోమవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోజుకో సంక్షోభం వెంటాడుతున్నా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రజాసేవే పరమావధిగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ ప్రజలు మెచ్చేలా వంద రోజుల పాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అందించడం జరిగిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల కారణంగా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోయి సంక్షోభం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్, సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. పంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా అభివృద్ధిని పక్కనపెట్టడమే కాకుండా సర్పంచ్‌లను దిష్టిబొమ్మల్లా చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు ఊపిరిపోసేలా నిదులు మంజూరు చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టేలా నిరుద్యోగ యువతకు



ఉపాధి అవకాశాలు కల్పించేలా మెగా డీఎస్సీ, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీను పునఃప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు వంటి ప్రజోపయోగ పథకాల దస్త్రాలపై అదికారం చేపట్టిన రోజే సంతకం పెట్టామని వివరించారు. ఇటీవల రాష్ట్రంలో వరద విపత్తులు ఏర్పడిన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అధికారులు, కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమించారన్నారు. వరద బాధితులను ఆదుకునే విధంగా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు అందించడం అభినందనీయమన్నారు. సంక్షోభంలోను, సంక్షేమం సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు కార్పోరేట్ సంస్థలతో మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 800 మంది నిరుద్యోగ యువతకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇప్పించామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. గత పాలకులు ఖజానాపై మోపిన ఆర్థిక భారాలను భరించుకుంటూనే ప్రజా సంక్షేమానికి పెద్ద వేస్తున్నామన్నారు. దీపావళి నుంచి మహిళలకు 3 ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమంతోపాటు అభివృద్ధి, మంచిని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరుశాతం అమలు చేసి తమది ప్రజా ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా వేదిక

## -జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. 2047 విజన్ కొరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని



ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ఈనెల 30న జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చామన్నారు. స్కానింగ్ చేసిన వెంటనే 11రకాల ప్రశ్నలు ప్రత్యక్షమవుతాయన్నారు. తమ సూచనలు ఆన్‌లైన్‌లో ప్రజలంతా పొందుపరచవచ్చునని వివరించారు. జిల్లాలోని ప్రధాన కూడలిలో ప్రజల కొరకు స్వర్ణాంధ్ర విజన్ ప్రచార పత్రాలు ఉంచాలని స్థానిక అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో రవీంద్రర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లె ప్రగతి వైపు : కూటమి నేతలు

**పిడుగురాళ్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రంలోలని ప్రతి పల్లె ప్రగతి వైపు పయనిస్తోందని కూటమి నేతలు అన్నారు. గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం కూటమి నేతలు పట్టణంలోని 4వ సచివాలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనుందని చెప్పారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి రానున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో గాడి తప్పి అప్పుల ఊబిలో



కూరుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. అనంతరం సంక్షేమానికి రెక్కలు స్వర్ణాంధ్ర మిషన్ 2047 గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల కాశీం సైదా, టీడీపీ 5వ వార్డు ఇన్‌చార్జి కందిమళ్ల శ్రీనివాసరావు, 4వ వార్డు అధ్యక్షుడు ఆడెపు కిరీటి, 262 బూత్ కన్వీనర్ బూర్సు శ్రీనివాసరావు, జాజం రంగారావు, జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటి సభ్యుడు దూదేకుల సలీం, 5వ వార్డు 280 బూత్ కన్వీనర్ షేక్ జానీపాల్గొన్నారు.

# ఆసీలు వసూలుకు వేలం పాటలు

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పట్టణంలోని కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్‌కు సంబంధించి ఆశీలు వసూలు చేసుకునే హక్కుకు సోమవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన పలువురు హాజరయ్యారు. పట్టణానికి చెందిన దాసరి విజయ్‌కుమార్ ఆరు నెలలకు గాను రూ.2.50లక్షలు, 18శాతం జీఎస్టీ, ఆరుశాతం స్టాంప్ డ్యూటీతో కైవసం చేసుకొన్నట్లు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వేలం పాటలు నిర్వహిస్తున్న మునిసిపల్ అధికారులు

# బాపట్ల ఎంపిడివోగా బాబురావు బాధ్యతలు

**బాపట్లరూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** బాపట్ల ఎంపిడివోగా బాబు రావు సోమవారం ఉద్యోగబాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదారణ బదీలలో భాగంగా చేబ్రోలు నుండి బాపట్లకు రావడం జరిగిందన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు అన్ని వెళ్ళల అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలను ప్రజలకు సచివాలయ సిబ్బంది తెలియజేయాలన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో బాబురావును పంచాయితీ కార్యదర్శులంతా పూలబోకే, దుశాల్వలతో సన్మానించారు.



# విజ్ఞాన్స్-ఎస్ఈసీల మధ్య అవగాహనా ఒప్పందం

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స యూనివర్సిటీ-హైదరాబాద్ ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ దొంతినేనితో వర్సిటీ వీసి పి.నాగభూషణ్ అవగాహనా ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం వల్ల ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతోపాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చున్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు, సెమినార్‌లు, ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తా మన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని



పెంపొందిస్తామన్నారు. ఎస్ఈసీ డైరెక్టర్ విద్యాసాగర్ దొంతినేని మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదున్విడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కోలగొట్లలో పొలం పిలుస్తోంది

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కోలగొట్లలో సోమవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులమీదుగా కార్యక్రమం ప్రారంభం జరుగుతుందన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు, రైతుమిత్ర సంఘాల సభ్యులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

**ముటుకూరులో ఎమ్మెల్యే పర్యటన :** ముటుకూరులో మంగళవారం జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు, డ్వాక్రా సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# క్వారీ గుంతలో పడి రైతు మృతి

దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : క్వారీ గుంతలో పడి రైతు మృతి చెందిన సంఘటన తేరాలలో జరిగింది. గ్రామానికి చెందిన కోడాలి శ్రీను(38) మూడు ఎకరాలు పొలానికి కౌలు తీసుకొని పంట సాగు చేస్తున్నాడు. పొలం సమీపంలోని కెసిపి క్వారీ గుంతలలో నీటిని మోటార్ ద్వారా పంటకు నీటిని అందించి పంటను సాగు చేస్తున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు క్వారీ గుంతలో మోటారు నీటిలో మునిగింది. సోమవారం ఎద్దుల సహాయంతో నీటిలో ఉన్న మోటారును పైకి లాగుతుండగా మోటారుకు కట్టిన త్రాడు తెగి మోటారుతో పాటు శ్రీను క్వారీ గుంతలో పడిపోయి మృతి చెందాడు. మృతునికి భార్య కుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్ల వైద్యశాలకు తరలించారు.



మృతుడు శ్రీను

# పాఠశాల గ్రౌండ్‌లో గడ్డిమందు పిచికారి

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గడ్డిమందు పిచికారి చేశారు. గ్రౌండ్ మొత్తం గడ్డి, పిచ్చిమొక్కలతో నిండివుండి విద్యార్థులు ఆడుకునేందుకు అడ్డంకిగా ఉండటాన్ని గుర్తించిన శ్రీసత్య సాయి కళ్యాణ మండపం నిర్వాహకులు పలుచూరి సుబా బ్రరావు, బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివారావులు గడ్డిని తొలగించేందుకు మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో కోలగొట్ల గ్రామ వైస్ ప్రెసిడెంట్ మమ్మి శ్రీనివాసరావు, పగడాల శంకర్‌లు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం తహశీల్దారు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కారంపూడిలోని తోట బజారులో ఉన్న 299/2బి/సి/39 సర్వేనంబర్లో 20 సెంట్ల ప్రభుత్వ భూమి కారంపూడికి చెందిన కిల్లా కాశీ ఆక్రమించాడని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పలిశెట్టి రాఘవ, బొమ్మిన శేషగిరిరావు, రామబ్రహ్మయ్య, కొండ తదితరులు కోరారు.



# నేడు ఒప్పిచర్లలో పొలం పిలుస్తోంది

**కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని ఏఓ బత్తుల యలమందారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన గాడిపర్తి శ్రీనివాసరావు పొలంలో కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం చిన్నకొదమగుండ్ల గ్రామంలో కూడా పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు

# దుర్గిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించేందుకు చేపట్టి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం సోమవారం దుర్గిలో నిర్వహించారు. కూటమి నాయకులు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం రామమోహన్‌రావు, జక్కా కొండలు, బిజెపి మండల కన్వీనర్ వెలిదండి శ్రీనివాసరావు, జనసేన నాయకులు రుద్రాల రవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు మరిచిపోరు

**కర్లపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు మరిచిపోరని ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు అన్నారు. సోమవారం నల్లమోతువారిపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ప్రజా సమస్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమేనని గ్రామ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు. మంచి పనులను చేసే వ్యక్తులను, ప్రభుత్వాలను ప్రోత్సహించినప్పుడే ప్రజారంజకమైన కార్యక్రమాలు మరిన్ని చేపట్టానికి అవకాశం ఉంటుందన్నారు. కూటిమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామిల మేరకు పెన్షన్ దారులకు రూ.1000పెంచి మొత్తంగా రూ.4వేలు అందజేయటం ప్రజలు ఎప్పటికి మరచిపోలేరన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ, వెంకట రెడ్డి, రాంబాబు రెడ్డి, సౌజన్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయంలో పలువురు బదిలీ

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులను సిబ్బంది బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఇసుకపల్లి ప్రశాంతిని దుగ్గిరాల మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీ చేశారు. పిరంగిపురం మండలం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న కె.రాజా రమేష్ మోహన్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ సిఎస్‌డిటిగా పనిచేస్తున్న కంటే భువనేశ్వరిని మేడికొండూరు తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. వట్టిచెరుకూరు తహశీల్దార్ కార్యాలయంలో సిఎస్‌డిటిగా పనిచేస్తున్న ఎం.వెంకట్రావును పొన్నూరుకు బదిలీ చేశారు. ఇక్కడ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి.ఆనందరావును బాపట్ల జిల్లాకు బదిలీ చేశారు. డిఎస్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న రామారావును పొన్నూరుకు బదిలీ చేశారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎన్.వెంకయ్యను పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు. ఇక్కడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జి.రామకృష్ణను ప్రత్తిపాడు మండలానికి బదిలీ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను పొన్నూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పోతురాజును బాపట్ల కలెక్టర్ కార్యాలయానికి, బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న నాగేశ్వరరావును పొన్నూరుకు బదిలీ చేశారు. పొన్నూరు అర్బన్ సర్వేయర్‌గా శ్రీనివాసరాజును రాజుపాలెం మండలం నుంచి ఇక్కడకు బదిలీ చేశారు. చేబ్రోలు సర్వేయర్‌గా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సునీల్‌ను బదిలీ చేశారు. చేబ్రోలు సర్వేయర్ వీరాంజనేయులును పెదకాకాని మండలానికి బదిలీ చేశారు.

# కర్లపాలెం ఎంపిడివోగా శ్రీనివాసరావు బాధ్యతలు

**కర్లపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** కర్లపాలెం ఎంపిడివోగా శ్రీనివాసరావు బాధ్యతలను సోమవారం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పూలబోకే, గజమాలతో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీలో ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు సమస్య, వీధిలైట్లు వంటి ప్రధాన సమస్యలను స్థానిక అధికారులతో త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఎలిషాబాబు, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గుండాల సైదులు యాదవ్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహిచారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందాల్సిన భూములను ఆక్రమణ దారులు పక్కదారిన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ సంధ్యారాణి అక్కడకు చేరుకొని న్యాయం చేస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.



# సఫాయి కార్మికులకు హెల్త్ క్యాంపు

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** కార్మికులచేత పనిచేయించుకోవడమే కాదు వారి సంక్షేమానికి కూడా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని సాంబశివ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సఫాయి కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు పట్టణంలోని రోడ్లను, కాలువలను శుభ్రం చేసే పనిలో ఉన్నందున వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసేందుకు మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది, కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ ప్రతిభా అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వచ్చే నెల ఐదో తేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం, అక్టోబర్ 20వ తేదీ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయస్థాయి ప్రతిభా అవార్డులు అందజేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు సౌత్‌రన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ నాయకులు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య తెలిపారు. గతంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు జాతీయస్థాయి ప్రతిభా అవార్డులను అందజేశామన్నారు. అక్టోబర్ 20వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు, ప్రైవేట్ కళాశాలల, పాఠశాలల కరస్పాండెంట్లకు, లెక్చరర్లకు జాతీయస్థాయి ప్రతిభా అవార్డులు అందజేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వారు చెప్పారు. అర్హులైనవారు ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు సెల్:9949929674, 7989088274 సంప్రదించాలన్నారు.

# ఫోటోగ్రాఫర్లు సాంకేతికంగా అభివృద్ధి చెందాలి : అర్బన్ సిఐ కేశవ రవికిరణ్

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక రంగానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు కూడా పోటీ పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్బన్ సిఐ కేశవ రవికిరణ్ సూచించారు. పల్సెస్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో సోమవారం జరిగిన



గుర్తింపుకార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి ఐడికార్డులు, ఇన్స్యూరెన్సు సౌకర్యం వంటివి కల్పించడం అభినందనీయమన్నారు. టెక్నికల్‌గా అభివృద్ధి చెందేందుకు కెనాన్ వర్క్‌షాప్ నిర్వహించడం శుభపరిణామమన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ మారం శివకుమార్, డాక్టర్ కీర్తి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు తమ హాస్పిటల్‌లో వైద్య ఖర్చులకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ప్రతి కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల పాత్ర కీలకమైందన్నారు. తెనాలి స్వాతీ కలర్‌ల్యాబ్ అధినేత అనిల్‌కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సమిష్టిగా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని, దేశిరాజు బాలగంగాదర్‌తిలక్, బి.రామాంజేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే ఆనందబాబు

**అమృతలూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ వ్యవస్థలన్నీ నాశనం చేసిందన్ని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవస్థలన్నింటిని గాడిన పెట్టి రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. యలవర్రు గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులను 100రోజుల పాలన గురించి అడిగి తెలుసుకొని ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. సచివాలయం సిబ్బంది ఇళ్ల గోడలు, తలుపులకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం జరిగిన సభకు ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో వందకు మించి పనులు చేసిందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ 2047విజన్‌గా రాష్ట్రన్ని సిఎం చంద్రబాబునాయకుడు ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. వాలంటరీ వ్యవస్థలేకపోయిన సకాలంలో పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం 20సం.రాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని ఎద్దేవచేశారు. కల్తీమద్యం అమ్మించి వేల కోట్లు దోచుకుని ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని విమర్శించారు. తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిపి హిందువుల మనోభావాలు దెబ్బతీనేలా చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దోపిడి పాలన చూసిన ప్రజలు 11సీట్లకే పరిమితం చేశారని, కూటమి ప్రభుత్వానికి విజయం చేకూర్చిన మీకు బాధ్యతతో పని చేసి ప్రజల నాయకుడుగా కాకుండా సేవకుడుగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వై.పిచ్చిరెడ్డి, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, సర్పంచ్ ఎం.నాగేశ్వరరావు, ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ, తహశీల్దార్ కె.నెహ్రుబాబు, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, ఎపిఎం ఎస్‌పి రాంబాబు, ఎంపిటిసి ఎం.ఝాన్సీరాణి, టిడిపి నాయకులు కె.మాథ్యూస్, పి.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, టిడిపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాలలో రాష్ట్రం ముందుకు : ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నరసరావుపేటలో స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర కొరకు చేస్తున్న కృషిని వివరించారు. విజయవాడ వరద బాధితులకు మూడు రోజుల్లో దాతలు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి స్పందించి రూ.350 కోట్లను ఇవ్వడం జరిగిందన్నారు. దాతలు ఇంత పెద్ద ఎత్తున స్పందించడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న నమ్మకం అన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ఏదైనా ఆపద వస్తే దాతలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చేవారు కాదన్నారు. వంద రోజుల్లో అద్భుతమైన ప్రభుత్వ పాలన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా తీసుకువెళ్తుందన్నారు. పట్టణంలోని 33వ వార్డులోనూ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛంధ సేవా సంస్థలు, దాతలు ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో తమవంతు సహకారాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్ళ కాలంలో అన్ని రంగాలలో రాష్ట్రం ముందుకు దూసుకువెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.




**కేసానుపల్లిలో జలజీవన్ మిషన్ ప్రారంభం...**

మండలంలోని కేసానుపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. మహిళలు, గ్రామ పెద్దలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. జలజీవన్ మిషన్‌తో గ్రామాలలో మంచినీటి కొరత రాదన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జునరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జశ్వంత్‌రావు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జశ్వంత్‌రావు సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. కాగా ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన సి.రవిచంద్రారెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేట నుండి వేరొక ప్రాంతానికి వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ జశ్వంత్‌రావు మాట్లాడుతూ గతంలో పల్నాడు జిల్లాలో పలుచోట్ల కమిషనర్‌గా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర అంశాలలో ఎక్కడా లోపం లేకుండా చూస్తామని కమిషనర్ జశ్వంత్‌రావు తెలియజేశారు.



## ప్రత్తిపాటి మాతృమూర్తి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు చదలవాడ, భాష్యం, తెదేపా నాయకులు


**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి విదితమే. కాగా సోమవారం ప్రత్తిపాటి నివాసానికి వచ్చి ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, సివిఆర్ గ్రూఫ్ ఆఫ్ ఛానల్ చైర్మన్ చలసాని వెంకటేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు కుర్రా అప్పారావు, ముద్దన నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగురైతు సంఘం నాయకులు, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఏఐటియుసి నాయకుడు పేలూరి రామారావు, తాళ్లూరి బాబూరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, షేక్ మహ్మద్ సాహెబ్, బొంతా భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు పాల్గొని నారాయణమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు సదాశివరావు, కరిముల్లా



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు చదలవాడ, భాష్యం ప్రవీణ్



ప్రత్తిపాటి తల్లి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు

## పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపరంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు. .సచివాలయ సిబ్బంది..కార్మికులు ర్యాలీ నిర్వహిం చి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ విజయలక్ష్మీ మాట్లా డుతూ స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమౌతుందన్నారు. ఇదేవిధంగా మండలంలోని గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆ కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు, మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజనం విషయంలో అజాగ్రత్త వహిస్తే తగిన చర్యలు : ఎంఈవో

**కొల్లిపర, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం విషయంలో ఏజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. సోమవారం మండలంలోని పిడపర్రు, కొల్లిపర, దావులూరిపాలెం గ్రామాల్లోని ప్రాధమిక పాఠశాలలను ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులు..మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన అనంతరం సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రధానో పాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యా ర్థుల ప్రగతిపై తల్లిదండ్రు లతో చర్చించాల న్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.



# పారిశుద్ధ్యకార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని బిజెపి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత కొరకు సోమవారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సఫాయి సురక్ష మెడికల్ క్యాంప్‌ను సిహెచ్‌సి వైద్యాధికారి విద్యతో



కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కరోనా సమయంలో సైతం పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలందించారని సుధాకర్‌బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలందించారని సుధాకర్‌బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఎం.విద్య అన్నారు. మొత్తం 51 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్యాధికారి విద్యతో పాటు జనరల్ వైద్యులు చైతన్య, కాటూరి వైద్యశాలకు చెందిన నిపుణులైన విద్యులు పాల్గొని బిపి, షుగర్ ఈసిజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పెదకూరపాడు, అమరావతి మండలాల బిజెపి అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, పమిడాల శ్రీనివాసు, అమరావతి మండల బిజెపి ఉపాధ్యక్షులు మేకల రామారావు, యువ మోర్చా అధ్యక్షులు సికా ప్రవీణ్, బిజెపి కార్యకర్తలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా, వారి హక్కులు హరించేటువంటి, కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నేడు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంలో భాగంగా నేడు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేడం జరిగింది. ముఖ్యంగా రూ.26 వేల వేతనాలు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొండలు, రాజారత్నం, అనీల్, రత్నం, సుధాకర్, కోటి తదితరులు పాల్గొన్నారు.



### అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీత్యాగరాజ కళావేదికగా కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో నమతీర్థల సిస్టర్స్ యుగళ గాత్ర సంగీత కచేరి జరిగింది. కచేరీని ప్రారంభిస్తూ శ్రీ త్యాగరాజ కీర్తనలతోపాటు పలు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై బీరక సురేష్ బాబ్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ కమిటీ వారు కళాకారులను సత్కరించారు.

# వైకాపాది విధ్వంసం.. కూటమిది అభివృద్ధి

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**రెంటచింతల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టించిన చోటు నుంచే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పునాదులు పడుతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే జూకలంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారిలో ముఖద్వార నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పలుగు చేతపట్టి ముఖద్వారానికి స్వయంగా పునాదులు తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో రెంటచింతల మండల కేంద్రంలో కోట్లాధి రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేశారని, అందులో భాగంగానే పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో ముఖద్వారం నిర్మించారని, వైసీపీ దుండగులు ఆ ముఖద్వారాన్ని ధ్వంసం చేయండం ఆనాడు ప్రజలకు గమనించినప్పటికీ వారి దౌర్జన్యానికి, గూండాయిజానికి ఎదుట నిలిచేందుకు బయపడ్డ రోజులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. నేడు ఎన్డీఏ కూటమి హయాంలో అభివృద్ధి ధ్యేయంగా గ్రామాల్లో, పట్టణాల్లో మౌలిక సదుపాయాలన కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తమ పాలనలో విధ్వంసాలకు తావులేదని, ఎవరైనా విధ్వంసాలకు పాల్పడాలని ప్రయత్నిస్తే వారికి చరమగీతం పాడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.



## విశ్వరూపాచార్య సిద్ధాంతికి జ్యోతిష్య చక్రవర్తి అవార్డు

**పిడుగురాళ్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రముఖ వాస్తు జ్యోతిష్య పండితుడు, పిడుగురాళ్ల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు కొమ్మూరి విశ్వరూపాచార్య సిద్ధాంతి ప్రతిష్టాత్మక జ్యోతిష్య చక్రవర్తి అవార్డును దక్కించుకున్నారు. ఈనెల 22వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం రెండో అంతర్జాతీయ హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక జ్యోతిష్యులు, మఠాధి పతుల సమ్మేళనంలో నవగ్రహ పరిష్కారాలు, ఆధ్యాత్మిక మార్గం అనే అంశంపై విశ్వరూపాచార్య మాట్లాడారు. హిందూ దేవాలయాల్లో ఆధ్యాత్మిక జ్యోతిష్య సమ్మేళనం నిర్వహించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో దేవాలయాల విలువలు, పరిస్థితులు వివిధ సమస్యలకు పరిహార క్రియలు సూచించవచ్చున్నారు. ఈ పరిహార క్రియలు ఆచరణలో సత్వర ఫలితం ఇవ్వాలంటే ఆధ్యాత్మిక మార్గంలో నడవడం ఎంతైనా అవసరమని, ఆలయాలను సందర్శించడం నవవిభక్తి మార్గంలో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ స్పిరిచ్యువల్ ఆస్ట్రాలజిస్ట్ ఫౌండర్ డాక్టర్ విశ్వనాథన్, డాక్టర్ కృష్ణమాచార్య చేతుల మీదుగా బిరుదు ప్రధానం చేశారు. తమిళనాడు, కేరళ, ఆంధ్ర తదితర రాష్ట్రాల నుంచి పలువురు జ్యోతిష్యులు, ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**-ఎమ్మెల్యేబ్రహ్మానందరెడ్డి**


**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** దయనందిన జీవితంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పారిశుధ్య కార్మికులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కరోనా మహమ్మారీ



సమయంలో వైద్యులు, పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కృషి అమోఘమన్నారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. శిబిరం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, వైద్యులు ఉదయభాను, కేపీచారి, రేవతి, రాణి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి అందించడమే ప్రభుత్వ ధ్యేయం: తెదేపాసీనియర్ నేత యాగంటి

**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. సోమవారం పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి బాటలో నడుపుతున్నారన్నారు. శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధిలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాని, బండ్ల శ్రీణివాసరావు, పులుసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చందుగౌడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గ్యాస్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత

**నకరికల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** గ్యాస్ వినియోగదారులను డీలర్లు, అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని మహిళలు, అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఉదయ్‌గిరి వెంకటస్వామి మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్లు తుప్పుబట్టినవి ఇస్తున్నారని, సిలెండర్లలో గ్యాస్‌కు బదులు నీళ్ళు ఉంటున్నాయన్నారు. గ్యాస్ తగ్గడం, వాచర్లు లేని సిలెండర్లు ఇవ్వడం, కొత్తగా ఓటిపిలు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా గ్యాస్ డీలర్లు ఇకెవైసి పేరుతో స్టౌ ట్యూబ్‌లు, స్టౌ లు, గ్యాస్‌కు సంబంధించిన వస్తువులను బలవంతంగా అంటగడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ పద్దతులను డీలర్లు మార్చుకోవాలని అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.



# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో యూత్ యాక్టివిటీస్‌లో భాగంగా సోమవారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రోటరీక్లబ్ ప్రతినిధులు రాయల శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, సాతులూరి శివకుమార్, ఎస్.కె.జిలానీమాలిక్, కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్. కరీమ్, షేక్.మస్తాన్‌షరీఫ్, పిఈటిలు గంగాధర్, సన్నీ, సైదారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 200 మీటర్ల పరుగుపందెం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ రోటరీక్లబ్ సెప్టెంబర్ 23 నుండి 29 వరకు అండర్-15, అండర్-17, అండర్-20 విభాగాలలో పరుగుపందెం పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అక్టోబర్ 2వతేదీ గాంధీజయంతి రోజున సర్టిఫికెట్స్, మెమోంటోలను అందజేస్తామన్నారు. ఆటల పోటీలలో నైపుణ్యం చూపిన విద్యార్థులకు ఇటువంటి సర్టిఫికెట్లు ఉన్నత చదువుకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు.




## ఎంఏఎం కళాశాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఎంఏఎం విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ విద్యతో పాటు సమాజానికి వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ఎంఏఎం కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 9:26 AM Page 1



# పెదకూరపాడులో రేపల్లె ఫాస్ట్ పాసింజర్, పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలంటూ వినతి

పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పెదకూరపాడులో రేపల్లె - సికింద్రాబాద్ ఫాస్ట్ పాసింజర్, పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు హాల్ట్ ఇవ్వాలని కోరుతూ మూడు వేలకు పైగా ప్రజల సంతకాలతో, స్థానిక సంస్థల తీర్మానాలతో కూడిన వినతిపత్రాన్ని నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుకు, గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణకు పెదకూరపాడు పరిసర గ్రామాలకు చెందిన నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గుంటూరులో ఎం.పి. శ్రీకృష్ణదేవరాయలును ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేయగా రైల్వేశాఖ దృష్టికి తీసుకు వెళ్లానని, అక్టోబర్ 4వ తేదీన విజయవాడలో రైల్వే డివిజన్ మీటింగ్ జరుగుతుందని, అందులో చర్చకు వచ్చేలా చూస్తానన్నారు. హాల్ట్ కోసం తప్పక కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తనవద్దకు వచ్చినవారు ఆ సమావేశానికి కూడా రావాలన్నారు. అనంతరం



ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణను వారి కారా ్యలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతినిధుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినతిపై ఆయన సానుకూలంగా స్పందించారు. పై అధికారుల దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, తెలుగుదేశంపార్టీ నాయకులు అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, మాజీ ఎంపిటిసి ముంతాజ్, గళ్ళా బాబు, వడ్లమూడి అప్పారావు, ఇతర ప్రజా సంఘాల నాయకులు సూరిబాబు, కొమ్మాలపాటి కోటేశ్వరరావు, చెరుకూరి రవి, పొట్టి సత్యనారాయణ, అత్తలూరు గ్రామానికి చెందిన మాదినేని వెంకట్రావు, కంభంపాడుకు చెందిన అర్తిమళ్ల వెంకటకృష్ణారావు, మాదినేని వెంకట్రావు, గార్లపాడుకు చెందిన నెల్లూరి శ్రీనివాసరావు, ఇతర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణతో లాభసాటిగా ఉత్పత్తులు : కలెక్టర్

**బాపట్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** వ్యవసాయ యాంత్రికరణతో ఉత్పత్తులు నాణ్యత పెరిగి అధిక ధరలకు రైతులు విక్రయించవచ్చని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పొలంబడి పిలుస్తోంది గోడ పత్రికను వ్యవసాయ అధికారులతో కలసి



పొలం పిలుస్తోంది గోడపత్రిక ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, తదితరులు

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సూచనలు అందజేయాలన్నారు. వ్యవసాయ సాగు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అనుభంద శాఖల పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వాటిపై వచ్చే రాబడిని తెలియజేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించి రైతులు నష్టపోకుండా నికర ఆదాయం సాధించే దిశగా రైతులను ప్రొత్సహించాలని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు రైతులు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవడంలో వైకాపా ముందు వరుసలో ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** బాధితులను ఆదుకోవడంలో వైకాపా ముందు వరుసలో ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల కొరకు పార్టీ శ్రేణులు పెద్ద మనస్సుతో నియోజకవర్గం నుండి స్పందిస్తున్నారని తెలిపారు. సోమవారం సహాయంలో మేము



సైతం అంటూ తమవంతు సహకారంగా వందకు పైగా దుప్పట్లు, చీరలు, పది క్వింటాళ్ళ బియ్యం వైకాపా నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి, మూలే రవీంద్రారెడ్డి, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చిట్టిబాబు, వైస్ ఎంపిపి వెంకటప్పారెడ్డి, నాయకులు మూలే రవీంద్రారెడ్డి అందజేశారు. అదే విధంగా వంద కేజీల వంట నూనెను హాలీవుడ్ రఘురామిరెడ్డి, ఆర్టీసీ మోహన్‌రెడ్డి, పద్మాలయ వేణు, చింతగుంట బ్రదర్స్ అందజేశారని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని 2, 3, 30వ వార్డుకు చెందిన వైకాపా నాయకులు షేక్.శిలార్‌బాషా, చిన్నబుజ్జి, తిపురయ్య, షేక్.రెహమాన్ లు నిత్యావసర సరుకులను పెద్ద ఎత్తున అందజేశారు. వైకాపా మైనార్టీ సెల్ నాయకులు, షేక్.కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ ఖాజావలి మాస్టారు, 33వ వార్డు నాయకులు ఎం.రాంబాబు, బొమ్ము కృష్ణారెడ్డి, వాసు, శ్రీను, ఆళ్ళ మణికంఠారెడ్డిలు 500లకు పైగా దుప్పట్లు, ఆయిల్, కందిపప్పు ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బాధితులను ఆదుకోవడంలో ఎల్లప్పుడు ముందుంటామన్నారు. వరద బాధితుల సహాయార్థం చేస్తున్న ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, మరికొంత మంది ముందుకు వస్తున్నారని ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని సూచనలు చేశారు. ముఖ్యంగా రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులకు న్యాయమూర్తి ఛాంబర్‌లాగా ఉండకూడదని తెలిపారు. రాష్ట్ర



ప్రభుత్వ నిబంధనలను అమలు చేస్తున్నారా లేదా అని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఖచ్చితమైన పద్ధతులను అవలంభించాలన్నారు. అదే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందే సేవలు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయానికి వచ్చే పౌరులకు అందించే సేవలు లోపం రానివ్వవద్దన్నారు. కార్యాలయానికి వచ్చిన పలువురిని పలకరించి కార్యాలయంలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు వెంట ఆర్డీవో ససరోజిని, తహాశీల్దార్ వేణుగోపాల్, రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పునరావృతమైతే సిబ్బందిపై కఠిన చర్యలు : ఎస్పీ

**బాపట్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పునరావృతమైతే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి తుషార్ డూడి అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో



ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాలనుండి 89 ఫిర్యాదులు అందాయన్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను తెలియజేశామని సత్వరమే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్దిష్ట గడువులోగ పరిష్కార మార్గం చూపకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించేటప్పుడు శాశ్వత పరిష్కార దిశగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఇది మంచి ప్రభుత్వం ..ఇది మనందరి ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలోని 6,7,8 వార్డుల్లో అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన కార్యక్రమాలపై కరపత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమం విషయంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎటువంటి రాజీ పడదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగ పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచడం జరిగిందన్నారు. వరదల సమయంలో అందరికీ అండగా నిలిచామన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు



అన్నివర్గాల ప్రజలు మద్దతును అందించాలన్నారు. పెద్ద ఎత్తున నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# సిఎం రీలిఫ్ ఫండ్‌కు లక్ష రూపాయల విరాళం

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపుతో లక్ష రూపాయల చెక్కును సిఎం రిలీఫ్ ఫండ్ నిధికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ద్వారా సోమవారం ఖాజీపాలెం డిగ్రీ కళాశాల అధ్యక్షులు మంతెన నరసరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ వరదలతో సర్వం కొల్పోయిన ప్రజలను తిరిగి సాదారణ స్థితికి తీసుకువచ్చి అన్ని విధాల ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎంతో అభినందనీయమన్నారు. విరాళాలు అందజేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని ఇంత పెద్దఎత్తున విరాళాలు ఇవ్వటం ముఖ్యమంత్రి చంద్రబాబు,



రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం ఉండటం వలనే విరాళాలు అందజేయటం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులతో అన్ని వేళ్ళలా అందుబాటులో ఉంటానన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బిటెక్ ఇసిఇ విద్యార్థులకు వర్క్‌షాప్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడారు. మైక్రోలింక్ పెరిఫరల్ కంట్రోలర్స్ సంస్థ ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌ను నిర్వహించామన్నారు. ఐఓటి అనే అంశంపై వర్క్‌షాప్ జరిగిందన్నారు. ఆర్టినో ప్రోగ్రామింగ్, ఆటోమిషన్ బెసిక్ సెన్సార్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందేందుకు కళాశాలలో మంచి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో



సంస్థ ప్రతినిధులు టి.గోవిందరావు, అధ్యాపకులు జగదీష్, డాక్టర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# జోనల్ పోటీలలోనార్త్‌జోన్ జట్టుకు 8 పాయింట్లు - సెంట్రల్ జోన్ జట్టుకు 6 పాయింట్లు

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న అండర్-23 మల్టీ డే ఇంటర్ జోనల్ పోటీలలో సోమవారం సెంట్రల్ జోన్ జట్టుకు ఆరు పాయింట్లు, నార్త్ జోన్ జట్టుకు 8 పాయింట్లు లభించాయి. సెంట్రల్‌జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్ల నష్టానికి 188 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు సాధించారు. అదే విధంగా నార్త్‌జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 193 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా తొమ్మిది పరుగులు చేసింది. మూడవ రోజు ఆట ముగిసినట్లు ఎంపైర్లు ప్రకటించారు. పోటీలను గ్రౌండ్ ఇన్‌చార్జి సీతాపతిరావు పర్యవేక్షించారు.

# అందరికి లబ్ధిచేకూర్చటమే ప్రభుత్వ లక్ష్యం : కామినేని

**యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ప్రభుత్వం పేద బడుగు, బలహీన వర్గాలు అందరికి మేలు జరిగే విధంగానే ముందుకు పోతుందని, ప్రతి ఒక్కరికి మేలుచేయటంలో స్థానిక శాసన



సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముందు ఉంటారని, అయన అదేశాలమేరకే కొండవీడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇది మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను పంపిణీచేయటం జరిగిందని మండల టీడీపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ షఫీ గ్రామ నాయకులు పంచాయితీ పిఎస్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూటికి నూరుశాతం ఇది మంచి ప్రభుత్వం

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** నూటికి నూరు శాతం ఇది మంచి ప్రభుత్వం అని టిడిపి నాయకురాలు డాక్టర్ సొపాటి గ్లోరి యానేట్ అన్నారు. సోమవారం పిట్టలవానిపాలెం మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు టిడిపి నాయకులతో కలసి ఆమె పర్యటించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైన ప్రజా సంక్షేమం అభివృద్ధి గురించి ఆలోచన చేస్తే మంచి ప్రభుత్వం అవుతుందని అన్నారు. వంద రోజులలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మంచి పని తీరును కనబర్చి మంచి ప్రభుత్వంగా ప్రజలకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు నుండి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మా మంచి ప్రభుత్వం అని ప్రజలు చెప్పటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో సెక్రటరి సుజాత, సచ్చివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సాయి మంగ సొసైటీ సేవలు అభినందనీయం

## - ఆర్టీసి డిపో మేనేజర్ రాజశేఖర్

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ ఆవశ్యకతను గుర్తించి సాయమంగా వెల్ఫేర్ సొసైటీ సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని తెనాలి ఆర్టీసి డిపో మేనేజర్ ఏ.రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు



కంకిపాటి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో డిపోలోనే 100బస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్‌ను అందజేశారు. డిపో మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో ఉన్న పస్ట్ ఎయిడ్ కిడ్స్ పరికరాల కాలం చెల్లాయన్నారు. నూతన పస్ట్ ఎయిడ్ కిడ్స్‌ను ప్రతి బస్సులోను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేల్ఫర్ సొసైటీ అధ్యక్షులు రమేష్‌కుమార్ మాట్లాడుతూ తన సంస్థ ద్వారా మరిన్ని మెరుగైన సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా బస్సుల ఆర్టీసి డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుధాకర్, రామకృష్ణారెడ్డి, బి.ప్రశాంత్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మునిసిపల్ ఛైర్మన్

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం దేశ వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం మెరుగుపరచడం కోసం రూపొందించిన స్వచ్ఛత హి సేవా వైద్యశిబిరాన్ని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ముస్లిం కమ్యూనిటీహాల్‌నందు మున్సిలప్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబులు ప్రారంభించారు. స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి పర్యవేక్షణలో ఆసుపత్రికి చెందిన వైద్యబృందం పట్టణంలోని 275 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్



కరిముల్లా, తేళ్లసుబ్బారావు, ఎస్ఎస్ సుభాని, గంగా శ్రీనివాసరావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మిరియాల రత్నకుమారి, మురకొండ మల్లిబాబు, అజారుద్దిన్, జానీభాషా, కొండా వీరయ్య, బిజెపి ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి టి జయరామిరెడ్డి, బిజెపి నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఆదిమూలం గురుస్వామి, మల్లెల శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## - ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే..కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే ఎన్ని సంక్షోభాలు ఎదురైనప్పటికీ, సంక్షేమాన్ని మాత్రం పక్కాగా అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను రూ. 4వేలు చేసి వేకువజామునే అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. టిడిపి నాయకులు బొర్రు రామారావు



మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన అన్ని హామీలను తప్పుని సరిగా అమలు చేస్తారన్నారు. ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ప్రకటనలతో ప్రజలను అయోమంలోకి నెడుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలను పరిగణలోకి తీసుకోవద్దన్నారు. ఇచ్చిన ఆరు హామీలను తప్పుని సరిగాఅమలు చేస్తామన్నారు. వంద రోజుల్లోనే వంద హామీలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. ఇటీవల వరదల వచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించిన సహకారం మరువలేనిదని ఇప్పటికే ప్రజలు చెప్తున్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వమని, ఇలాంటి కూటమి ప్రభుత్వమే ఎల్లవేలా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటున్నారన్నారు. ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వం చేసిన హామీలను, నెరవేర్చిన ఘనతకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, ఎంపిఎం గోపి, మొవ్వా వెంకటకృష్ణ, తదితరులున్నారు.

# సంక్షోభ సమయంలో జనసంక్షేమం కోసం పనిచేసిన మంచి ప్రభుత్వం : తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజులలోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుంటున్న కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా 100 రోజులు పూర్తిచేసుకుంది. దీనిని పురస్కరించుకొని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు పట్టణంలోని పలు వార్డులలో



టిడిపి నాయకులు ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 100 రోజులలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆ వార్డులో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్‌లు తేళ్ల సుబ్బారావు, ఎస్ఎస్ సుభాని, టిడిపి నాయకులు మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దిన్, మస్తాన్‌వలి, కొండా వీరయ్య, మిరియాల రత్నకుమారి, షేక్ జానీభాషా, తోట బ్రహ్మస్వాములు, బషిరున్, కరిమూన్, రహీం, కట్టా శ్రీనివాసరావు, ఆర్మిబాజీ, బాజీ, నాగూర్, మహ్మద్, మహ్మద్ అత్తర్‌మీరాసా, ఉమర్‌అలీ. ఆయా వార్డులకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ముళ్ల గుట్టలోకి దూసుకు పోయిన ఆర్టీసి బస్సు

**యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట మరియు సంతపేట గ్రామాల మధ్య చిలకలూరిపేట డిపోకు చెందిన అర్‌టీసి బస్సు అదుపుతప్పి ముళ్ళకంచలోకి దూసుకు పోయిన సంఘటన సోమవారం సాయంత్ర సమయంలో చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం ప్రతి రోజుల చిలకలూరిపేట నుండి ఫిరంగిపురం వెళుతుందని, అయితే ఫిరంగి పురం నుండి వస్తున్న తరుణంలో రెండు గ్రామాల మధ్యకు వచ్చేసరికి ఎదురుగా



వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించ బోయి అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న ముళ్ళకంచలోకి దూసుకు పోవటం జరిగిందని, కంచలో ఉన్న విద్యుత్ స్థంబానికి ఢీకొనటం వెంటనే వైర్లు తెగిపోయాయని, ఇంతలో సబ్‌స్టేషన్‌లో లైన్ ట్రిప్ అవ్వటం వల్ల ఎటువంటి ప్రమాదం జరుగలేదన్నారు. బస్సులో సుమారు ముప్పైమందిపైనే ఉంటారని ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదని, చిన్నపాటి దెబ్బలు మాత్రం తగిలినట్టు తెలుపుతున్నారు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు, రెవిన్యూ, అర్‌టీసి అధికారులు తరలి వెళ్లారు.

# రఘురామకృష్ణంరాజు దిష్టిబొమ్మ దహనం

**కొల్లిపర, సెప్టె ంబరు 23 ప్రభాతవార్త:** ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఉద్దేశపూర్వకంగా తొలగించి దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు నిరసనగా కొల్లిపరలో రాస్తారోకో నిర్వహించి రఘురామకృష్ణంరాజు దిష్టిబొమ్మను దహనం చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో పిల్లి గంగాధర్‌రావు, బత్తుల రవి, పోకిరి దిలీప్, పోకిరి శ్యామ్, పులగం రవి మరియు దళిత నాయకులు ఉన్నారు.



# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



## మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమ త్వాలను గౌరవిం చాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

## జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంత ర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌ మత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మిం గ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసం గిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సద స్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సము ద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమ యంలో పునరావాస చర్యల్లో సహకరించు కోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియొ కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫిమియొ కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పర స్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అం దిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతరా ్జతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్ట బద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌ మత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటా మని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో- పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.

**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బం దికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేత లతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.



# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమా ణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచా రం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్ని కల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యా లను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెం డో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతాని కిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.

**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజ కీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషిం చారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

## నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

## భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



## యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేత లు చర్చలు జరిపినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరిస్థి తులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తా వనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడు దలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడిం చింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలి పారని పేర్కొంది. జి-20, క్వాడ్ వంటి కూట ముల ద్వారా సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయి న్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివ రించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ- అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నా యని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనా లపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ-9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసా గింది.


ఇండో- పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అందజేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బల మైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడైన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వా మ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతి థ్యం లభించింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పా టు ప్రపంచదేశాల సంబంధిత విషయా లపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపో యారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాం డర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనె నెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావసోనతంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరాను న్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం



## ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీ తారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరి గిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లా డారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఎ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మి కతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడ కుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లా డటం పట్ల పలువురు సోషల్ మీడియా యూ జర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తు న్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టి యన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవా ల్సిందిపోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యనించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉం డండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

## క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోని యాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కం గనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకు





డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తు న్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రా లు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, పడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపిం చారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యా నించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్య లను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపిం చాలని సవాల్ విసిరింది.

# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడు తున్నారని, బహుజనులు వారి హక్కులను పొం దడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడ ియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వే షన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొ న్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యా నించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమ ర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ్ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకు న్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



24-9Pg6exHMNWJQE.qxd:24-9Pg6exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1



# కలెక్టర్ హామీతో చిత్తూరు.. తచ్చూరు సర్వీసు రోడ్డు ఉద్యమం విరమణ



తచ్చూర చిత్తూరు అధికారులతో చర్చిలు జరుపుతున్న సిపిఐ నారాయణ

**నింద్ర, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నింద్ర మండలంలో సోమవారం పాదిరి వద్ద జరిగిన చిత్తూరు తచ్చూర సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని గత రెండు రోజులు జరుగుతున్న ఉద్యమం చిత్తూరుజిల్లా కలెక్టర్ జోక్యంతో ఉద్యమం విరమిస్తున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. తచ్చూరు చిత్తూరు హైరోడ్డుకి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు సర్వీసురోడ్డు ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నిరసన తెలిపిన సంబందిత అధికారులు పట్టించుకొలేదని నారాయణ విమర్శించినారు. అధికారులు మొండివైఖరికి నిరసనగా హైవేపై వంట వార్పు కార్యక్రమం చేపట్టా మని అన్నారు. తచ్చూరు చిత్తూరు హైవేకి రైతుల నుంచి కారు చౌకగా భూములు కొట్టేయలని ప్రయత్నం చేస్తే సిపిఐ రైతు సంఘాల ఆద్వర్యంలో పోరాడిన ఫలితంగా ఎకారాకి 18లక్షల రుపాయిలు పొందగలిగారు అన్నారు. రోడ్డు పక్కన ఎత్తైన గోడలు నిర్మిస్తే రైతుల పంట పోలాలకి దున్నేందుకు, నాటడం, నూర్పిడి కోసం ఎలా వెళ్ళాలని ప్రశ్నించినారు. బ్రిడ్జికట్టాల్సి నటు వంటి అవసరం ఉన్నా దానిని విస్మరించడం కూలీల బతుకు కొట్టడమేనని ఆరోపించారు. రోజూ అడవి వైపున వున్న భూమిలో సాగు చేసుకోవాలని కట్టేలు, పశువుల మేతకు వారికి దినదిన గండమవుతుందని తెలియజేసారు. సత్వరం కరూర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేసారు. రైతాంగ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రహదారి బంద్ పాటిస్తామని హెచ్చరించినారు.

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేషనల్ హైవే అథార్టీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట డైరెక్టర్, తహాశీల్దారు, హైవే అధికారులు ఉద్యమం చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని నారాయణతో సుదీర్ఘం చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపిఐ చిత్తూరు కార్యదర్శి నాగరాజు, రైతు నాయకులు చిరంజీవినాయుడు, భాస్కర్‌రెడ్డి, సిపిఐ తిరుపతి జిల్లా సమితి సభ్యులు మహేష్, నగరి కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్ పాల్గోన్నారు.

# సడెన్‌గా గేర్ మార్చిన పవన్! - షాక్‌లో చంద్రబాబు?

**ఒంగోలు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:** ఏపీలో టీడీపీ కూటమిలో పవన్ ప్రాధాన్యం భాగానే ఉంది. అదే సమయంలో ఆయన కీలకమైన శాఖలనే చూస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమిలో టీడీపీలో చేరికలు ఎక్కువగా సాగుతున్నాయి. వైసీపీ నుంచి వస్తున్న వలసలు అన్ని సైకిల్ ఎక్కేస్తున్నాయి. జనసేనలోకి పెద్దగా రావడం లేదు అన్న మాట. దీంతో ఇప్పుడు పవన్ గేర్ మార్చి స్పీడుపెంచారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. టీడీపీలో కూటమిలో ముఖ్య భాగస్వామిగా ఉంటూనే కీలకమైన జిల్లాలో బలం పెంచుకునే వ్యూహాన్ని పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నట్లు సమాచారం. గోదావరి జిల్లాలో ఇటీవల ఒక జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జనసేనలోకి వెళ్తామని చెప్పి ఆ తరువాత సైకిలెక్కేశారు. దీంతో పవన్ కూడా కొంత అలర్ట్ అయ్యారు. మిత్రులుగా ఎంత ఉన్నా సరే ఎవరి రాజకీయం వారిదే అని అంటున్నారు. వైసీపీ నుంచి వస్తున్న నాయకులను తాము ఎందుకు చేర్చుకోకూడదు అనే ఆలోచనలో పవన్ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జనసేనాని గేర్ మార్చి గేట్లు ఎత్తేశారు అంటున్నారు. దీని ఫలితంగానే ప్రకాశం జిల్లాలో బిగ్‌షాట్‌గా ఉనన బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలోకి వచ్చారని చెప్తున్నారు. పైగా ఆయన జగన్‌కు సమీప బంధువు. దీంతో వన్‌షాట్.. టూ బడ్స్ అన్నట్లు వైసీపీని వీక్ చేయడం మోరల్‌గా కూడా దెబ్బతీయడం జరిగిందంటున్నారు. దాంతో పాటు కృష్ణా జిల్లాలో కూడా మరో కీలక నేతను జనసేన తనవైపు తిప్పుకుంది. సామినేని ఉదయభానువైసీపీని వీడి జనసేన కండువా కప్పుకోనున్నారు. దీంతో ఆ జిల్లాలో జనసేన జోష్ పెరిగింది. జనసేన ఎందుకు ఇలా ఒక్క సారి తన స్ట్రాటజీని మార్చుకుంది అంటే ముందస్తువ్యూహామే అంటున్నారు విశ్లేషకులు. రేపటి రోజున ఎటు నుంచి ఎటు పోయినా తన బలాన్ని పెంచుకుంటే దానికి తగ్గట్లుగా రాజకీయ వాటా ఉంటుందనే ఆలోచనతో ఇదంతా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు పవన్ ఒక మాట చెప్తూ ఉండేవారు. మన బలం ఎంతో తెలిస్తే వచ్చే సరికి మరింత డిమాండ్ చేయగలుగుతామని, ఇప్పుడు 21 సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉందని చెప్పారు. అందుకు వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పవన్ పార్టీని సిద్ధం చేస్తున్నారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అందుకోసం జిల్లాలో బలమైన నాయకులను వైసీపీని వీడి వస్తున్న వారిని పార్టీలో చేర్చుకునేందుకు సముఖత వ్యక్తం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఏదీ ఏమైనా ప్రకాశం జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నాయకుడు జనసేనలోకి వెళ్ళడం ఆ పార్టీకి జిల్లాలో బలోపేతం కానున్నది అన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

# స్వర్ణాంధ్ర 2047 మిషన్‌లో భాగస్వాములు కండి

## - క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు,సలహాలను పంచుకోండి
## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 దార్శనికత పత్రం, ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టి సారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని, నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజనప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన ,సిపిఓ వై శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాస్వామ్య పక్షాల నుండి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్ బ్యాకను అందంచాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విపుల కల్గిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్త, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సుపరిపాలన వాతావరణం ప్రాధాన్యతగా అభివృధజ్ఞ విధానం, సాంకేతికతో కూడిన అందుబాటులో వైద్యం, నై పుణ్యం, పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, వ్యాపార ,వాణిజ్య అసోసియేషన్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇలా వివిధ వర్గాలకు అవగాహన కల్పించి, అభిప్రాయాలు పంచుకొనేలా పోస్టర్లతో అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.



స్వర్ణాంధ్ర 2027 విజన్ ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

# పవిత్రమైన పుష్కరిణి అపవిత్రం

## - కరుణాకర్‌రెడ్డి ప్రమాణంపై టిడిపి నేతల ప్రతిస్పందన



**తిరుపతి,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా గతంలో చేసిన పాపాలన్నీ చేసేసి లడ్డూప్రసాదాల నెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడేలా చేయడంతో బాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పవిత్రమైన పుష్కరిణిలో స్నానంచేసి అపవిత్రం చేశాడని టిడిపి నేతలు విమర్శించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పుష్కరిణిని శుద్ధిచేసి స్వచ్ఛమైన పవిత్రతీర్థాలను నింపిన అందులో సోమవారం సాయంత్రం కరుణాకర్‌రెడ్డి స్నానం చేసి అపవిత్రం చేశాడన్నారు. గతంలో ఛైర్మన్‌గా ఉన్నపుడు స్వామివారి నిధులు పక్కదారిపట్టించి, దాని ద్వారా కమీషన్లు దండుకోవడం బడ్జెట్లో కేటాయించని కాంట్రాక్టు పనులను ఇష్టారాజ్యంగా దేవుని సొమ్ము ఖర్చుచేయడం పాపం కాదా అని టిడిపి నేతలు నరసింహాయాదవ్, సుగుణమ్మ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఈతమాకుల హేమంత్‌యాదవ్, మధు తదితరులుతో కలసి అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో లెక్కకు మించి పదవులను కేటాయించి ఎవరిష్టానుసారంగా దేవుని దర్శనాల టిక్కెట్లను అమ్ముకుని వ్యాపారకేంద్రంగా మార్చేశారన్నారు.

నిధులను పక్కదారిపట్టించి రాజకీయం చేయాలేదా అని ప్రశ్నించారు. స్వామివారికి పాపం చేస్తే ఏమవుతుందో చూస్తారని అన్నారు. అటు వైపిసి నేతలు ఇటు టిడిపి నేతలు గరుడవద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చివరకు పోలీసులు ఇరువర్గాలను సంయమనంతో పంపేశారు.

# వాల్తేరు రైల్వే డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశం సోమవారం నొవొటెల్ హోటల్ లో జరిగింది. డివిజనల్ కమిటీ సమావేశం లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డివిజన్ పరిధిలో ఎంపీలు పాల్గోని పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనుల పురోగతి, మన్యం జిల్లా పార్వతీపురం నుండి అంతర్ రాష్ట్ర రహదారిపై పార్వతీపురం కొమరాడ గ్రామం మద్యనాలుగు లెవెల్ క్రాసింగ్ల మూసివేతస్థితి, చీపురుపల్లి స్టేషన్ వద్ద కోణార్క్ ఎక్స ప్రస్ ఫలుక్‌నామా ఎక్స్‌ప్రెస్ , యశ్వంతపూర్ ఎక్ స్ప్రెస్ బి.బి.ఎస్, టిపిటీ, ఎకె స్ప్రెస్ కోసం స్టాపులు అవసరమని చరి ్చంచారు. జి.సిగడమ్ స్టేషన్లో బ్రహ్మాపూర్ ఇంటర్సిటి ఎక్ స్ప్రెస్ ను అపడం పై చర్చ ,తిరుమల, గోదావరి ఎక్ స్ప్రెస్ లు విజయగరం, వరకూ పొడిగింపు, చీపురుపల్లి ,రాజాం, పాలకొండ , పలాస, ప్రతిపాదిత లైన్ స్టేటస్ ఆఫ్ డిపిఆర్, విశాఖపట్నం నుండి విజయగరం వరకు ప్రస్తుతం నడుపుతున్న డియం పాసింజరు ట్రైన్ సాలూరు వరకు, పొడిగింపుపై చర్చించారు. వందేభారత్ (విశాఖపట్నం-రాయపూర్) బొబ్బిలి కూడలిలో హాల్ట్ పాత ట్రై వి ం గ్ పునరుద్ధరించాలని కోరారు. పాసింజర్ ట్రైన్ విజయగనరం నుండి రాయగడ వరకు ఉదయం 6 గ ం ట ల క ు వేయాలని కోరారు ఈ సమావేశం వాల్తేరు డివిజన్ అ ధి కా ర ు ల ు పాల్గోన్నారు.

# 'కల్తీ'నెయ్యి వ్యవహారంలో ఏం జరగనుంది?



## - ఆరోపణలు, సవాళ్లతో వీడని ఉత్కంఠ
## -ఐజి స్థాయి అధికారితో విచారణకు 'సిట్'

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు, చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన "కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ ప్రతిఒక్కరిలోనూ నెలకొంది. గత ఐదురోజులుగా ఈ వివాదంపై అటు టిటిడి అధికారులు, ప్రభుత్వం ఇటు గత ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలను పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం చేస్తున్నారు. మరీ ఏకంగా పూర్వధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించి సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలని పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, పనిగట్టుకుని గత వైసిపి ప్రభుత్వంపై తప్పులు చెబుతున్నారనేది మాజీ ఛైర్మన్ల వాదనలు. మరీ దీనిపై ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వం, టిటిడి అధికారులు లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో వెల్లడించడం విశేషం. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగానే గాక ప్రపంచంలోని శ్రీవారి భక్తులు తిరుమల వివాదంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం కూడా అంతే వేగంగా కల్తీనెయ్యితో లడ్డూల తయారీపై ఐజి స్థాయి అధికారితో "సిట్"ఏర్పాటుచేసి గత కొంతకాలంగా తిరుమలలో ,లడ్డూపోటులో ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేవుని లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్ళుకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే చర్చ మొదలైంది. లడ్డూల నాణ్యతపై వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో గత రెండురోజులుగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కూడా నెయ్యికల్తీపై తీవ్రంగానే స్పందించారు. తమ బోర్డు పాలనలో ఎలాంటి తప్పులు చేయలేదని, దేవుని ప్రసాదాల తయారీలో పవిత్రతకు భంగం కలిగించలేదని, తాము పొరబాట్లు చేయలేదని సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని స్వామివారి పుష్కరిణిలో స్నానంచేసి తడిబట్టలతో వెంకన్న ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయకొట్టి కర్పూరహారతినిచ్చి ప్రమాణం చేయడం మరింత సంచలనంగా మారింది. తాము తప్పుచేసి ఉంటే నేను నాకుటుంబం సర్వనాశనం అయిపోవాలని ,నెయ్యిలో తప్పు జరిగిఉంటే సర్వనాశనం అయిపోతాం అని వ్యాఖ్యానించారు. అంతేగాక దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టిటిడి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల ఆధారంగా నెయ్యికల్తీ జరిగిందని, జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరఫరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం అంతుబట్టడం లేదు. నిజంగా ఇంతటి దారుణాలకు పాల్పడటం, గత బోర్డులో కొందరు సభ్యులు కూడా స్వామివారికి అపచారం చేశారనేది భక్తుల్లో కొత్తచర్చ మొదలైంది. ఈ వివాదాలకు తాత్కాలికంగా సోమవారం ఆలయంలో టిటిడి ఆలయ అధికారులు, ఆగమశాస్త్ర పండితులు, అర్చకులు మహాశాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ చేసి భక్తుల్లో విశ్వాసం పెంపొందింపజేశారు.

భక్తులు నిస్సందేహంగా స్వామివారి లడ్డూలు స్వీకరించచవ్చని, ఇప్పుడు నాణ్యతతో కూడిన ఆవునెయ్యితో లడ్డూప్రసాదాలు తయారుచేసి విక్రయిస్తున్నామని టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతేగాక ఇప్పటికే రోజువారీగా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంటాయి. సుమారు 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుంటే సరాసరి 3లక్షలు లడ్డూలు టిటిడి అందించినట్లు గణాంకాలు వెల్లడించారు.

# కాంతిరాణాపై తొందరపాటు చర్యలు వద్దు : హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జత్వాని వేధించిన కేసులో ఏపీ హైకోర్టులో విజయవాడ మాజీ పోలీసు కమీషనర్ కాంఇరాణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సోమవారం విచారణ జరిగింది. విచారణను ఈ నెల 24కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. మంగళవారం వరకు కాంతి రాణా తాతపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశించింది. ఈ రోజు విచారణ సందర్భంలో ఈ కేసుల్లో పూర్తి వివరాలు సమర్పించేందుకు స్వల్ప సమయం కావాలని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు కోర్టును కోరారు. అలా చేయని పక్షంలో తక్షణమే పిటిషనర్‌ను అరెస్ట్ చేసే ప్రమాదం ఉందని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీరామ్ కోరారు. ఇప్పటికే ఈ కేసులో కుక్కల విద్యాసాగర్‌ని అరెస్ట్ చేసారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను రేపటికి వాయిదా వేసారు. అప్పటి వరకు ఆయనపై ఎలాంటి తొంతరపాటు చర్యలు వద్దని ఆదేశించారు,.దర్యాప్తు కాంతి రాణా తాత సహకరించాలని ఆదేశించింది.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - రూ.5కే రుచికరమైన టిఫెన్, భోజనం - మంత్రి మండిపల్లి



**రాయచోటి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్నా క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి విడతలో వంద క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబర్, మధ్యాహ్నం, రాత్రికి అన్నం, కూర, పపఉప్పు, సాంబర్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకు 400 మందికి, రోజుకు 1200 మందికి టిఫిన్, భోజనం ఉంటుందన్నారు. సీఎం పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేద వాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

## -ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలి - అఖిలపక్ష యూనియన్ ధర్నా

**గాజువాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుదే ్శించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు కార్మిక చట్టాలను కే ంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే అని ఆరోపించారు. ఉక్కు కార్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్టీల్ ఏ ఐ టి యూసి అధ్యక్షులు కెఎస్ఎన్‌రావు అధ్యక్షతన జరిగన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ జె అయోధ్యారామ్, మసేన్ రావు, సె రామకృష్ణ నీరుకొండ రామచంద్రరావు కె రాజబాబు, నరేష్ కుమార్, జి ఆనంద్, డి దేముడు, వై టి దాస్, యు రామస్వామి, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో సోమవారం సాయంత్రం ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడం, భక్తులమనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని తిరుమలలో పోలీసు కేసు నమోదు చేశారు. ఐదు సెక్షన్‌ల క్రింద ఆయనపై కేసు నమోదైంది. లడ్డూలనెయ్యి కల్తీ వివాదంపై ఆయనపై వచ్చిన ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి మాజీ ఛైర్మన్ హోదాలో ఆలయం ముందు వచ్చారు. అక్కడ ప్రమాణంచేశారు. ఇదీ కాస్త ప్రభుత్వానికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రమాణంసమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, కులమతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం ముందుగానే తిరుమల పోలీసులు కరుణాకర్‌రెడ్డి నుండి రాజకీయవ్యాఖ్యలు చేయబోనని అంగీకారపత్రం కూడా తీసుకున్నారు. అయితే నిబంధనలు ఉల్లంఘించారనే కోణంలో పోలీసులు ముందుకు కదిలారు.

# విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపిపిహెచ్‌సి వైద్యుల నిరసన

**విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్సర్వీస్‌కోటా కుదింపుకు సంబంధించిన జీవో నెం.85ను వెంటనే రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి)ల వైద్యులు డిమాండ్‌చేశారు. విజయవాడ అలంకార్‌సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో డాక్టర్లు మాట్లాడుతూ గత శనివారం ప్రభుత్వానికి తమ సంఘం లేఖ రాసిందని, జూలై 23న వైద ్యశాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చామని, తరువాత సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లకు తమ బాధను వెల్లడించామని తెలిపారు. ఇన్‌సర్వీస కోటాను కుదిస్తూ జిఓ 85ను ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటివరకు తమకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రానందున ఆందోళన బాటపట్టామన్నారు.



# దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారికి గుంటూరుకు చెందిన కె కిరణ్‌బాబు వారి కుటుంబసభ్యులు 53 గ్రాముల బరువైన బంగారు లక్ష్మి కాసుల పేరును సోమవారం దుర్గమ్మకు కానుకగా సమర్పించుకున్నారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం విజయవాడకు చెందిన డి మధు, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ నటరాజ నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు నేతృత్వంలో వారి శిష్యబృందం శ్రావణి, దీత్య, భార్గవి, హన్విన్, నాగదుర్గ, వేదిత, హాసని తదితరులు దశావతారాలు, అలరింపు, జతి, థిల్లానా, వినాయక కౌతం, సంధ్యాప్రస్తుతి లకు అనుగుణంగా నృత్యరీతులను అభినయించి భక్తులను ఆకట్టుకున్నారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం కర్ణాటక సంగీత గాత్ర కచేరి భక్తజనాన్ని ఆనంద పరవశులను చేసింది. విశాఖపట్నానికి చెందిన ఎన్‌విఎల్ ప్రసన్న , నామ తీర్థాల కృష్ణ ప్రియ సోదరీమణులు అంబవాణి, శారదే కరుణానిదే, వల్లభ నాయకస్య, శివే పాహిమాం, సరస్వతి నమోస్తుతే, మాతే తదితర కీర్తనలను శ్రావ్యంగా ఆలపిస్తూ అమ్మవారికి నీరాజనాలందించారు వయోలిన్‌తో సుబ్రహ్మణ్యం రాజు, మృదంగంతో సిహెచ్ సూర్య వారి గాత్రానికి ముచ్చటైన సహకారమందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

MN 11 PAGE-GNT:MN 11 PAGE-GNT 01/01/01 10:18 AM Page 1



# టిటిడీలో ప్రక్షాళన జరగాల్సిన సమయం ఆసన్నమైంది

## - మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రక్షాళన జరగాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో వినియోగించే ఆవు నెయ్యికి బదులు కలుషిత నూనెలతో లడ్డు ప్రసాదం గత వైసిపి పాలనలో టీడీడీ పాలక మండలి కాసులకు కక్కుర్తి పడి స్వామి వారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన తీరును దేశవ్యాప్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ ఘటనను నిరశిస్తూ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా వైకుంతపురం శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధానంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మమాయాగం నిర్వహించారు. వైకుంఠం తిరుపతి దేవస్థానంలో జరిగిన పొరపాట్లను ప్రక్షాళన చేస్తూ ముందుకు వెళ్ళేందుకు మహాయాగం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు ఆలయ సహాయ కమీషనర్ అనుపమ, ఆలయ అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహాయాగం అనంతరం ఆలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నూటికి నూరు శాతం గత టిడిపి పాలకులు దర్శనం టికెట్లు అమ్ముకోవడానికి చూపిన శ్రద్ద లడ్డు ప్రసాదం తయారీలో చూపలేదు అన్నారు. గత టిటిడి ఛైర్మన్ మూడు లక్షల75వేల దర్శన టిక్కెట్లు అమ్ముకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. దేవస్థానం నివేదికలు పరిశీలిస్తే కొన్ని అక్రమాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి విషయంలో భగవంతునిపై భక్తి విశ్వాసాలు నిజాయితీగా, పని చేసే వారిని నియమిస్తుంది అన్న భావనను వ్యక్తం చేశారు. ఏ మతమైనా ఆ మతానికి సంబంధించిన నమ్మకాలను అగౌరవపరచడం సరైన విధానం కాదన్నారు. అది ఎవరికి జరిగిన ఖచ్చితంగా ఖండించి తీరాల్సిందేనన్నారు. మహా యాగం ద్వారా దేవదేవుడైన తిరుమల తిరుపతి దేవస్థానంలో పొరపాట్లను ప్రక్షాళన చేసుకని ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట పలువురు జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీ పాత్రల స్ఫుర ద్రూపి స్థానం నరసింహారావు: సాయి లక్కరాజు

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** రంగస్థలంపై పాత్రల ద్వారా ప్రేక్షక జన హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరుచుకున్న స్థానం గారు స్త్రీ పాత్రల స్ఫుర ద్రూబి అని స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షులు సాయి లక్కరాజ్ పేర్కొన్నారు. స్థానిక మారీసుపేటలోని స్వరలయ వేదిక కార్యాలయంలో సోమవారం పద్మశ్రీ స్థానం నరసింహారావు 122వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్కరాజు స్థానం వారికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కరాజు మాట్లాడుతూ రంగస్థల నాటకాలలో స్త్రీ పాత్రలు వేసేందుకు మహిళలు ముందుకు రాని నాటి పరిస్థితుల్లో, స్థానం



నరసింహారావు స్త్రీ పాత్రలను వేసి ఆ పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేవారని, సత్యభామ, చింతామణి, మధురవాణి, దేవదేవి వంటి పాత్రలను స్థానం వారు అత్యంత రమణీయంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రంగస్థలం నటుడిగా పద్మశ్రీ అందుకున్న తొలి నటుడు స్థానం నరసింహారావు అని చెబుతూ ప్రేక్షక హృదయాలలో స్థానం వారి స్థానం సుస్థిరమన్నారు. తొలుత స్థానం వారి చిత్రపటం చెంత పువ్వు నుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, హేమంత్‌కుమార్, రమేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి విరాళం

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** వరద బాధితులకు అనేక సంస్థలు తమ వంతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ తమ సేవా దృక్పదాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయానికి వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ



వంతుగా రూ.2.51లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ బృందం డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పవనిప్రియాంక, డాక్టర్ అనీల్‌కుమార్, డాక్టర్ కె.శ్యామ్‌సుందర్, వైశ్య ప్రముఖులు పెండేల వెంకట్రావు, తాత శ్రీనివాసరావు తదితరులున్నారు.

## స్వచ్ఛతాహి సేవ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

### - డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ అన్నపూర్ణ

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరం సేవలను పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. స్థానిక కొత్తపేటలోని ఆయుష్మాన్ వైద్య కేంద్రంలో సోమవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని వైద్య నిపుణులు ఈ వైద్య శిఇరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ అన్నపూర్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం పట్టణ పరిశుభ్రతలో నిమగ్నమై ఉంటారని,



వారికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని అమలు రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన ఈనెల 17వ తేది నుండి ప్రారంభమైన స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలలో భాగంగా సమాజ ప్రయోజనకరమైన అనేక కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ సీనియర్ వైద్యులు సమక్షంలో మెరుగైన వైద్య సేవలను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, ఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, బిజెపి నాయకులు కఠారి వాసుదేవనాయుడు, బీజేవైం జిల్లా అధ్యక్షులు మైలా హరికృష్ణ, యోగానంద కిషోర్, రేణుకదేవి, పాల్గొనగా వైద్య శిబిరంలో డాక్టర్ బి.సుస్మిత, డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.ఉమామహేశ్వరి, డాక్టర్ బి.సుస్మిత, డాక్టర్ పి.విజయకిరణ్, డాక్టర్ ఎం.శ్వేత, డాక్టర్ పి.అంకినీడు, డాక్టర్ మౌనికకుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందేబాల చంద్రమౌళి, తదితర సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## చైల్డ్ పోర్నోగ్రఫీపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

### - సినీ దర్శకుడు దిలీప్‌రాజా

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** పిల్లలు అశ్లీల వీడియోలను చూడటం, డౌన్‌లోడ్ చేయడం నేరం కాదన్న తమిళనాడు హైకోర్టు ఉత్తర్వులను సుప్రీం కోర్టు తోసిపుచ్చడం పిల్లలున్న తల్లిదండ్రుల గుండెల మీదున్న కుంపటిని దించడమేనని సినీ దర్శకులు దిలీప్‌రాజా హర్షం వెలిబుచ్చారు. స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ పోక్స్ చట్ట ప్రకారంగా పిల్లలు ఫోర్న్ వీడియోలు చూడటం, డౌన్‌లోడ్ చేయడం నేరమని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయం అన్నారు. చైన్నై హైకోర్టు ఇచ్చిన తీర్పుని సవాల్ చేస్తూ ఓ తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయాన్న ఆయన గుర్తు చేశారు. దీనిపై సుప్రీం తీర్పు భారతదేశ ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ పిల్లల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లేనని అందుకు గాను సుప్రీం ధర్మాసనానికి భారతీయుడిగా చేతులు జోడించి నమస్కరిస్తున్నానని ఆయన చెప్పారు. అంతే కాకుండా విచారణ సందర్భంగా చైల్డ్ పోర్నోగ్రఫీ పదంపై చట్టసవరణ చేయాలని సూచించడం గమనార్హమని దిలీప్‌రాజా పేర్కొన్నారు. కొందరి జీవితాలు ఫోర్న్ వీడియోలకు బానిసలై నందు వలన మానసికంగా విపరీతంగా ప్రవర్తించడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు.

# మన ఇల్లు..మన గౌరవం.. ఇది మంచి ప్రభుత్వం

**గుంటూరు కలెక్టరేట్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలోను,స్వంత స్థలాల్లోనూ మంజూరు చేసిన ఇళ్ళల్లో ఆప్షన్ 1,2 విభాగాల్లో నిర్మిస్తున్న ఇళ్ళను వేగవంతగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ఇల్లు,మన గౌరవం కార్యక్రమాన్ని నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించేలా సంబంధిత శాఖాధికారులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి కలెక్టర్ నాగలక్ష్మి మన ఇల్లు మన గౌరవం,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలపై మున్సిపల్ కమీషనర్లు,ప్రత్యేకాధికారులు ,ఎంపిడివో,తహసీల్దార్,హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలోనూ,సొంతింటి స్థలాల్లో ఆప్షన్ 1 కింద స్వయంగాను,అప్షన్ 2 కింద ప్రభుత్వం నుంచి నిర్మాణ సామాగ్రి తీస్కొని లబ్ధిదార్లు ఇల్లు నిరి ్మంచుకుంటు న్నారన్నారు .జిల్లాలో పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి ఫేజ్‌లో మంజూరు చేసిన ఇళ్ళల్లో దాదాపు 28,730ఇళ్ళు ఆప్షన్ 1,2లలో లబ్ధిదారులునిర్మించుకుంటున్నారని, వీటిలో ఇప్పటివరకు 11,00మాత్రమే పూర్తయ్యాయన్నారు. సెప్టెంబర్ 24,25తేదీల్లో మున్సిపల్ కమీషనర్లు,ఎంపిడివోలు, తహసీల్దార్లు,హౌసింగ్ అధికారులు,ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలన్నారు.సెపె ్టంబర్ 26వ తేదిన



గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో స్పెషల్ ఆఫీసర్లు సంబంధిత శాఖల అధికారులు ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై సమావేశం నిర్వహించాలన్నారు.సెప్టెంబర్ 28వ తేదిన లే అవుట్ లో మంజూరు చేసిన అప్షన్ 1,2 లబ్ధిదారులతో ఉదయం 10.00గంటలకు,సొంత స్థలాల్లో మంజూరు చేసిన ఆప్షన్ 1,2 లబ్దిదారులతో సాయంత్రం 3.00గంటలకు సదస్సులు నిర్వహించి వేగవంతంగా ఇళ్ళు పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.సదసు ్స నిర్వహణకు ముందుగానే లే అవుట్ వారీగా ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి,విద్యుత్,నీటి సౌకర్యం,లబ్దిదారులకు బిల్లుల మంజూరు తదితర అంశాలపై ఉన్న సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మొదటి ఫేజ్‌లో మంజూరు చేసిన ఇళ్ళను మార్ి చ 2025నాటికి ఖచ్చితంగా పూర్తిచేసుకోవాలని ,నిర్ధేశిత సమయం దాటినతర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎప ్పటికీ ఆర్ధిక సాయం అందించడం కుదరదని లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నిర్ధేశించిన ప్రకారం ప్రతిఇంటికి వెళ్ళి ప్రభుత్వం 100రోజుల పాలనలో అమలుచేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కరపత్రాలను పంపిణీచేసి,స్టిక్కర్లను అతికించాలన్నారు.స్వర్ణంధ్రా 2047 విజన్ డాకూ ్యమెంట్ క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు, విద్యార్థులు, రైతులు,వ్యాపారులు,తదితర అన్నివర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.సమావేశంలో హౌసింగ్ పిడి వేణుగోపాల్,సీపిఓ శేషశ్రీ,జిల్లా ఉపాధి అధికారి రఘు,జిల్లా పరిశ్రమలశాఖ ఉప సంచాలకులు సుధాకర్ పాల్గొన్నారు.

# గోడదూకి పారిపోయిన 65మంది గురుకుల పాఠశాల విద్యార్థులు

- -పోలీసులు, స్థానికుల సహకారంతో పట్టుకున్న వైనం
- -ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేదింపులే ప్రధాన కారణం అన్న విద్యార్థులు
- -పాఠశాల సిబ్బందిని అంతా మారుస్తాం అన్న డిసివో పద్మజ
- -విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించిన డిఎస్పీ, రెవిన్యూ అధికారులు

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద, మధ్య తరగతి పిల్లలు, ప్రతిభావంతులైన నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా వారి భవిష్యత్తు తీర్చి దిద్దేందుకు ప్రభుత్వాలు ఉచితంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో చేరే వారు అధికంగా నిరుపేద వారే. అయితే జిల్లా పరిసర ప్రాంతాల నుండి వచ్చే చిన్నారులు అయిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇక్కడే ఉండి విద్యనభ్యసించ వచ్చు. అయితే ప్రభుత్వం వీరికి తల ఒక్కకింటికి రోజుకు 40రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. వీటిని సంబంధిత ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో వీరి బాగోగులు చూస్తుంటారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో గత సంవత్సరం నూతనంగా ప్రారంభించిన అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సుమారు 480మంది వరకు చిన్నారులు విద్య నభ్యసించుతున్నారు. అయితే కొంత కాలంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ మరియు సంబంధిత ఉపాధ్యాయులు వేదింపులకు గురిచేస్తున్నారని, వీరు పాఠశాలలోని పదవ తరగతి చదివే ఎసెక్షన్ 34మంది, బి



గురుకుల పాఠశాల నుండి పారిపోయి కొండదిగి వస్తున్న బాలురను పట్టుకున్న పోలీసులు



పాఠశాలలో అందరి విద్యార్థులతో సమావేశ మై వివరాలు అడుగుతున్న కె నాగేశ్వరరావు

సెక్షన్ 33మంది మూకుమ్మడిగా పాఠశాల ప్రహరీ గోడను సోమవారం ఉదయం దూకి సమీపం కొండలపైకి పారిపోయారు. ఇది గమనించిన మిగిలిన ఉపాధ్యాయులు వారిని వెంబడించి అందులో మిగిలిన విద్యార్థుల సహకారంతో 30మంది వరకు పట్టుకొని వారిని కొట్టుకుంటూ పాఠశాలకు తీసుకుపోయారు. ఇది చూసిన మిగిలిన విద్యార్థులు కొండ దిగకుండా సుమారు మూడు కొండలు ఎక్కుతూ వారికి అందకుండా జాతీయ రహదారి ప్రత్తిపాడు మండలం తమ్మలపాలెం గ్రామ సమీపంలో దిగివస్తున్న వారిని పోలీసుల గాలింపులో తారసపడగా వారిని అందరిని అదుపులోకి తీసుకున్నారు. వారికి స్థానిక ఎస్సై బాలకృష్ణ, రూరల్ సిఐ సుబ్బనాయుడు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. సమస్యలు పరిష్కరించితే మాకు ఇబ్బంది లేదని వారు చెప్పటం జరిగింది. తదుపరి సంఘటన ప్రాంతానికి డివిజనల్ డిఎస్పీ కె నాగేశ్వరరావు విచ్చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యార్థులు వివరిస్తూ పాఠశాలలో ఉన్న నలభైవరకు బాత్‌రూములను నిత్యం కడిగిస్తున్నారని, భోజనం సరిపడా మరియు సరిగా లేని విధంగా అందజేయటం, ఏదో ఒక కారణం చూపి పిల్లలకు ఫైన్ కట్టించటం, ఉచితంగా సీటు ఇవ్వవల్సి నా విద్యార్థుల నుండి 4వేల నుండి 12వేల వరకు వసూలు చేయటం జరిగిందన్నారు. అంతే కాకుండా పేరెంట్స్‌ను సరిగా కలవనియ్యడని, వారు తెచ్చిన అల్పాహారాన్ని కొంత వారు తీసుకుంటారని, మిగిలినది మాకు ఇస్తారని, ఇంటికి తీసుకు పోతామని అడిగితే వారు వచ్చేటప్పుడు ఒక కుర్చీ కొనుగోలు చేసి తీసుకు వస్తే పంపుతామని డిమాండ్ చేస్తాడని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పాన్‌పరాగ్‌లు, గుట్కాలు, మధ్యం సేవించటం జరుగుతుందని, వీటన్నింటిని విద్యార్థులపై నెపం నెట్టడం జరుగుతుందని, అర్ధరాత్రి సమయాలలో గోడదూకి పోతున్నారని, నెపం నెట్టారని, పాఠశాలలోగాని బయటగాని జరిగే స్కూల్ గేమ్స్‌కు పంపించటం గాని అడిపించటం గాని చేయరన్నారు. అంతేకాకుండా ఎవరన్న వచ్చినప్పుడు వారికి ఏమి చెప్పావు అని చితకబాదటం పరిపాటిగా మారిపోయిందని, ప్రిన్సిపాల్ దగ్గరనుండి ఉపాధ్యాయులు నిత్యం చితకబాదటం ఎక్కువగా జరుగుతుందన్నారు. వీటన్నింటిని పరిష్కరిస్తామని ఇక నుండి ఇటువంటి కార్యక్రమాలు చేయకూడదని, మంచిగా విద్యనభ్య సించాలని విద్యార్థులకు డిఎస్పీ హామీ కోరారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరాలు అడుగుతుంటే మాత్రం ఇటు అధికారులకు గాని, పాత్రికేయులకు గాని అయన సమాధానం సరిగా లేకపోవటం అయన సరిగా చెప్పకపోవటంతో ఇటు పాత్రికేయులు, డిఎస్పీ కె నాగేశ్వరరావు అగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థుల చెప్పేవిధానం బట్టి మీపై కేసులు నమోదు చేయవల్సి ఉంటుందని హెచ్చరించారు. అయన వివరిస్తూ సంబంధిత విషయాలను అయా ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ మరియు కమిటీ దృష్టికి తీసుకుపోవటం జరుగుతుంద నాన్నరు. ప్రతి వారం స్థానిక ఎస్సై పాఠశాలను సందర్శించటం జరుగుతుందని, సమస్యలు ఉంటే అయన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తహశీల్దార్ జయశ్రీ, ఎంపిడివో వై హనుమారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుబ్రమణ్యం సిబ్బందితో కలసి పూర్తివివరాలను సేకరించి నివేదికలు పంపుటకు సిద్దంచేస్తున్నారు.

**పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను వెంటనే మారుస్తాం డిసివో పద్మజ :** ప్రతి మాసం పాఠశాల పరిశీలనకు వస్తుంటామని, విద్యార్థులను సమస్యలపై చెప్పమని అడిగినా చెప్పలేదని, ఇప్పుడు వీరు ఇంతమంది గోడ దూకి పోయారంటే ఇక్కడ ఏమి జరిగిందో అర్ధమవుతుందని, వెంటనే పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అద్యాపకేతర సిబ్బందిని వేరే పాఠశాలకు పంపి, అక్కడి నుండి వారిని రప్పించటం జరుగుతుందన్నారు.

**సమస్యలపై వార్త కథనం :** పాఠశాలలో



'గురుకుల' విద్యార్థుల కడగండ్లు!

..పాడైన కూరగాయలతోనే భోజనం!

గత సంవత్సరం డిసెంబరు మాసంలో ప్రచురించిన కథనం

విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలపై వార్త పత్రికలో గత సంవత్సం 2023 డిసెంబర్ 14వ తారీకున "గురుకుల" విద్యార్థుల కడగండ్లు. .ప్రచురించటం జరిగింది. దీనిపై అప్పుడు అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నారేగాని సరిఅయిన పరిష్కారం చూపకుండా గాలికి వదిలేసారని, స్థానిక విద్యార్థులే అంటున్నారు.

## స్వర్ణాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మునిసిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** పట్టణంలోని 7వ వార్డు సచివాలయంలో 10,11 వార్డుల పరిధిలో సోమవారం స్వర్ణాంధ్ర 2047 పోస్టర్‌ను మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్ర 2047లో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ, ప్రతి వార్డునుండి వారి సలహాలు, సూచనలు సేకరించాలని ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్ధేశించిందని వివరించారు. ప్రజలు వారి అభిప్రాయాలను మొబైల్ ద్వారా కాని,



పోస్టర్‌మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా కాని తెలియచేయవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి పి జ్యోతి, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వార్డుల కన్వీనర్లు షేక్ అబ్దుల్ మజీద్, బెజ్జం రవి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ఆరోపణలు నిజాలా, నిందలా నిగ్గు తేల్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే : కాంగ్రెస్ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విశ్వఖ్యాతి గాంచిన తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనూనెలు, నిషిద్ధ పదార్ధాలు వినియోగించారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిజాలా, నిందలా నిగ్గు తేల్చాల్సిన భాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. ఈ సమస్య రాష్ట్రానికో, ఒక దేశానికో కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలలో ఉన్న స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీసాయని, అందుకు కారణమైనవారు ఎవరైనా, ఎంతటి గొప్పవారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంమీద సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జితో కానీ, సిబిఐతో గానీ విచారణ చేయించి నిజా,నిజాలు నిగ్గుతేల్చి గాయపడిన కోట్లాదిమంది భక్తుల మనసులకు ఊరట కల్పించాలని ఆయన కోరారు.

## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదానికి సంబంధించి డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల దీక్షకు మద్దతును జనసేన నాయకులు తెలియజేశారు. నియోజక వర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు వెంకటేశ్వరస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ఆలయ పూజారులతో ఆలయాన్ని శుభ్రం చేశారు. హిందువుల



మనోభావాలను గత ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. లడ్డూ ప్రసాదాలలో నాణ్యమైన ఆవు నెయ్యి వాడకుండా జంతు కొవ్వుతో తయారైన నెయ్యిని వాడటం శోచనీయమని ఈ సందర్భంగా నాయకులు బొర్రా వెంకట అప్పారావు అన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటాం : మండల తెదేపా అధ్యక్షుడు

**యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహాయ సహకారాలతో విద్యార్థులకు ఎటువంటి కష్టం కలుగ కుండా ఇక నుండి మంచి అహారం, వసతి కల్పించటం జరుగుతుందని, ఇక నుండి భయపడవల్సిన అవసరం లేకుండా ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తనకు కాల్‌చేస్తే వెంటనే పదినిమిషాలలో మీదగ్గర ఉంటానని పాఠశాల విద్యార్థులకు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు భరోసా కల్పించారు. ఇంత మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో అధ్యాపకులు, ఉన్నత స్థాయి అధికారులు నిర్లక్ష్యం చూపటం బాదకలిగించిందని, ఇది మరలా జరుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, త్వరలోనే మానాయకుడు పర్యటించి సమస్యలను ఒక గాడిలోకి తీసుకురావటం జరుగుతుందని, ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడకుండా విద్యార్థులను మంచి నడవడికకు అలవాటు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. విద్యార్థులకు ఎంత కష్టం కలిగితే గాని మూడు పెద్దకొండలు ఎక్కటం జరిగిందని, అక్కడ ఏమైనా జరిగితే ఎవరు విద్యార్థుల తల్లిద ండ్రులకు సమాదానం చెపుతారని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని తెలిపారు.

## మండలంలోని ఈపూరివారిపాలెం, దండమూడి గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** మండలంలోని ఈపూరివారిపాలెం, దండమూడి గ్రామాలలో సోమవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి 100 రోజల పాలనలో ప్రభుత్వం నిర్వహించిన



సంక్షేమపథకాలు ముద్రించిన కరపత్రాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ కే శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జి నాగబైరు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల పద్మావతి, కనపర్తి సుబ్బారావు, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## కనపర్రు నైస్ పాఠశాల విద్యార్థుల సౌకర్యాలకు రూ50వేలు ఆర్థిక సహయం అందించిన ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

**నాదెండ్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి ఇన్నర్‌వీల్ క్లబ్ పాటుపడుతుందని చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజని తెలిపారు. సోమవారం మండలంలోని కనపర్రు నైస్ పాఠశాలలో




విద్యార్థుల సౌకర్యాలకోసం రూ50వేలు ఆర్దిక సహయాన్ని అందించారు. పాఠశాలలో చదువుతున్న 200మంది విద్యార్థులకు అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజనాలను క్లబ్ సభ్యులు ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఆహర పదార్థాలను నిల్వ ఉంచుకోవడానికి రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు. క్లబ్ మాజీ అధ్యక్షురాలు నార్నె విజయలక్ష్మి భర్త నార్నె వీరయ్యచౌదరి వర్ధంతి సందర్భంగా ఈ ఆర్ధిక సహయాన్ని ఆమె అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్లు నార్నె జయలక్ష్మి, దండా రమాదేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బాంగ్లదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజీతో రెండో ప్లేస్‌లో కొనసాగు తోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఓరూర్క్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఓరూర్కే 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్ఘాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్ఘాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మానుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లిన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్స్‌మెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిథ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్వెస్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేమీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.

## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు విని యోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.





క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమ య్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం, భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంఓ సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.






## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయ పడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థిక వేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్ ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి దారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.



## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముంద స్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొ న్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పా రు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొల గించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కా లన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.



# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి. ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14